సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
ఆదివారం | 15 డిసెంబర్ 2024 | పేజీలు 9


## జిల్లాలో ప్రశాంతంగా కొనసాగిన
# నీటి వినియోగదారుల సంఘాల ఎన్నికలు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం యొక్క ఏపీఎఫ్ఎంఐఎస్ చట్టం 1997, 2018 వ సంవత్సరం సవరణ చట్టం ప్రకారం జిల్లా కలెక్టర్ తిరుపతి వారి ఆదేశముల మేరకు తిరుపతి జిల్లా నందు 34 మండలాల్లో గల 610 నీటి వినియోగదారుల సంఘములకు ఎన్నికలు శనివారం ఉదయం 8 గంటలకు ప్రారంభమై సాయంత్రం ఏడు గంటల వరకు ముగించబడినది. అందుకు గాను 3600 మంది ఎన్నికల సిబ్బందిని నియమించి వినియోగించడం జరిగింది. మొత్తం 610 నీటి వినియోగ దారుల సంఘాలకు గాను 3690 టీసీలు (టెర్రిటరీ కాన్స్టిట్యూన్సీ) కలవు. శనివారం సాయంత్రం 5 గం.ల వరకు 610 నీటి వినియోగదారుల సంఘాలకు గాను 406 ఫలితాలు డిక్లేర్ చేయడం జరిగింది. 3690 టీసీ లకు గాను 2831 టీసీ లకు ఫలితాలు ప్రకటన చేయడం జరిగిందని, నీటి వినియోగదారుల సంఘాల ఎన్నికల ప్రక్రియ జిల్లాలో ప్రశాంతంగా కొనసాగిందని సూపరింటెండెంట్ ఇంజనీర్ తెలుగు గంగ ప్రాజెక్టు మదన గోపాల్ శనివారం రాత్రి ఒక ప్రకటనలో తెలిపారు.

### జనవరి 10 నుండి 19 వరకు
# వైకుంఠ ద్వార దర్శనాలు

- అన్ని రకాల ప్రత్యేక దర్శనాలు రద్దు
- టోకెన్లు కలిగిన భక్తులకు మాత్రమే దర్శనాలకు అనుమతి



**తిరుమల, మేజర్‌న్యూస్ :** శ్రీవారి ఆలయంలో అత్యంత ప్రాముఖ్యమైన వైకుంఠ ఏకాదశి పర్వదినం పురస్కరించుకుని వచ్చే ఏడాది జనవరి 10 నుండి 19వ తేది వరకు తిరుమల శ్రీవారి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనాలకు టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. ఈ నేపథ్యంలో సామాన్య భక్తులకు అధిక ప్రాధాన్యమిస్తూ టీటీడీ పలు నిర్ణయాలు తీసుకుంది. భక్తులు ఈ అంశాలను దృష్టిలో పెట్టుకుని టీటీడీకి సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేయడమైనది. వైకుంఠ ఏకాదశి ద్వార దర్శనం నేపథ్యంలో టీటీడీ తీసుకున్న నిర్ణయాలు. దర్శన టోకెన్లు/టికెట్లు ఉన్న భక్తులను మాత్రమే దర్శనాలకు అనుమతిస్తారు. టోకెన్లు లేని భక్తులను తిరుమలకు -మిగతా 2లో

# కాణిపాకం ఆలయంలో అయ్యప్ప భక్తులు రద్దీ

04లో

## శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూధన్‌రెడ్డి
# దౌర్జన్యం



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :**

- శ్రీకాళహస్తి స్వర్ణముఖి నది ఆనుకుని అక్రమ కట్టడాలు
- ప్రభుత్వ స్థలమని తెలిసిన దర్జాగా నిర్మాణం
- తొలగించేందుకు వచ్చిన శ్రీకాళహస్తి మున్సిపాలిటీ ప్రభుత్వ అధికారులపై బూతు పురాణాలు
- శ్రీకాళహస్తిలో ఒక్క ఇల్లు కూడా ఉండనీయనంటూ బెదిరింపులు
- మాజీ ఎమ్మెల్యే తీరుపై మండిపడ్డ పట్టణ ప్రజలు

శ్రీకాళహస్తి పట్టణం స్వర్ణముఖి నదిని అక్రమ నిర్మాణం చేపట్టిన కబ్జాదారులపై అధికారులు సర్వే చేసి అక్రమ కట్టడాలు కూల్చడం జరిగింది. అక్రమ కట్టడాలు కూల్చివేస్తున్న సమయంలో వైయస్సార్ పార్టీ నాయకులు వాస్తవాలు తెలుసుకోకుండా అధికారులపై అనవసరంగా బూతు పురాణంతో తిట్టు పోశారు. శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే ఐదేళ్ల పాటు అధికార అండతో ఈయన చేసిన ఘనకార్యాలు అన్ని ఇన్ని కావు. శనివారం ఈయన అనుచరుడు స్వర్ణముఖి నదిని ఆక్రమించి అక్రమ కట్టడాలు నిర్మించారు. ఇది శ్రీకాళహస్తి మున్సిపాలిటీ స్థలమని తెలిసికూడా తప్పుడు రికార్డులు సృష్టించి -మిగతా 2లో

## తిరుమలలో సీబీఐ నేతృత్వంలోని సిట్ తనిఖీలు



**తిరుమల, మేజర్‌న్యూస్ :** సీబీఐ నేతృత్వంలోని సిట్ అధికారులు తిరుమలలోని పలు ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించారు. సిట్ చీఫ్ వీరేష్ ప్రభు, మురళి రంభలు శ్రీవారి ఆలయంలో పలు కీలక ఆధారాలు సేకరించినట్లు సమాచారం. శ్రీవారి ఆలయంలోని లడ్డూ పోటు, ఆలయం వెలుపల ఉన్న బూందీ పోటు, నెయ్యి నిల్వ కేంద్రం, మార్కెటింగ్ గోడౌన్‌లో తనిఖీలు నిర్వహించి నెయ్యి కాల్చి వ్యాపారంలో డాక్యుమెంట్స్ సేకరించింది సిట్ బృందం. లడ్డూ తయారీ విధానం, నెయ్యి వినియోగం, ప్రసాదాల తయారీ, నెయ్యి సరఫరాతో పాటు ఇతర అంశాలపై ఆలయ అధికారుల నుంచి వివరాలు సేకరించారు. దర్యాప్తులో భాగంగా టీటీడీ ప్రొక్యూర్మెంట్‌లో అవసరమైన రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. పోటు కార్మికులు, ప్రొక్యూర్మెంట్ సిబ్బందిని నెయ్యి కల్తీపై ప్రశ్నించినట్లు సమాచారం నిన్న తిరుపతిలోని భూదేవి కాంప్లెక్స్‌లో సిట్ బృందం కీలక సమావేశం నిర్వహించారు. అనంతరం టీటీడీ పరిపాలన భవనంలో టీటీడీ ఈవో శ్యామల రావుతో సమీక్ష నిర్వహించారు. ఇక భూదేవి కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన సిట్ ఆఫీస్ కు పోలీస్ చెక్ పోస్ట్ ఏర్పాటు చేయాలని సూచించినట్లు సమాచారం. అనుమతి లేనిదే ఎవరినీ భూదేవి కాంప్లెక్స్ లోకి అనుమతించకుండదని ఆదేశాలు జారీ చేసింది.

## మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై
# అవగాహన సదస్సు



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :** తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు ఆదేశాల మేరకు శనివారం ఉదయం వెస్ట్ మహిళ రక్షక్ సిబ్బంది తిరుపతి సబ్ డివిజన్ పరిధిలోని రిక్షా కాలనీ నందు మహిళలు, పిల్లలతో సమావేశమై ప్రస్తుతం సమాజంలో ఆడ పిల్లలు, మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాల గురించి, వాటిపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, అలాగే సామాజిక మాధ్యమాల్ల వలన అనర్థాలు, వ్యక్తిగత ఫోటోలు వీడియోలు పెట్టడం వలన కలిగే నష్టం గురించి అవగాహన కల్పించారు. ప్రస్తుతం అత్యాధునిక పరిజ్ఞానంతో చెసే సమాదానం ఇవ్వకూడదని చెప్పి అటువంటి కాల్స్ ఏమైనా వస్తె వెంటనే ఆ ఫోన్ నెంబర్ బ్లాక్ చేసి, విషయాన్ని దగ్గర్లోని పోలీస్ స్టేషన్ లేదా సైబర్ క్రైమ్ విభాగాలను సంప్రదించాలని. తెలియపరిచారు. అదేవిధంగా బ్యాంకు వారు ఎప్పుడు కానీ కస్టమర్స్ యొక్క అధార్ కార్డు మరియు ఓటిపి నంబర్‌ను ఎప్పుడు అడగరని, అలాంటి కాల్ ఏమైనా వచ్చినప్పుడు కూడా -మిగతా 2లో

## రూ.7.10 కోట్లతో యాదమరి మండలంలో
# రోడ్డు పనులకు శంకుస్థాపన

- కలెక్టర్, పూతలపట్టు ఎమ్మెల్యే కె.మురళిమోహన్



08లో

# అధునాతన సాంకేతిక పరిశోధనా సంస్థల ఏర్పాటుతోనే అభివృద్ధి



05లో



## సాగునీటి సంఘం ఎన్నికలలో కూటమి అభ్యర్థుల విజయకేతనం

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలో 12 చెరువులకు నీటి సంఘాల ఎన్నికలు శనివారం ప్రశాంతంగా జరిగాయి. ఈ ఎన్నికలను ఇరిగేషన్ ఏఈ యతి రాజు, మండల తాసిల్దార్ వెంకటరమణలో ఆధ్వర్యంలో నిర్వహించారు. రాయలచెరువు అధ్యక్షుడిగా కొడవ కంటి అర్జున నాయుడు, ఉపాధ్యక్షుడిగా బలిజపల్లికి చెందిన త్యాగరాజులు, అనుప్పల్లి చెరువుకు అధ్యక్షుడిగా జగదీష్, ఉపాధ్యక్షుడిగా గంగయ్య, బొప్పరాజు పల్లి చెరువుకు అధ్యక్షుడిగా హనుమంత యాదవ్, ఉపాధ్యక్షుడిగా యారం రామకృష్ణయ్య, పిల్లారి కోన చెరువుకు అధ్యక్షుడుగా దొంగర కృష్ణయ్య, ఉపాధ్యక్షుడిగా టీ, భాస్కర్ నాయుడు, సంగటి ముద్దల కోన చెరువు అధ్యక్షుడిగా కుప్పనాయుడు, ఉపాధ్యక్షుడుగా నాగేశ్వరరావు, తీంట్ర కోన చెరువు అధ్యక్షుడిగా నాదముని రెడ్డి, ఉపాధ్యక్షుడిగా మునిరత్నం నాయుడు, బాదురు చెరువు అధ్యక్షుడిగా వై, దొరస్వామి నాయుడు, ఉపాధ్యక్షుడిగా నరసింహులు, కోడి చెరువు అధ్యక్షుడిగా లెక్కల మల్లేశ్వరమ్మ, ఉపాధ్యక్షుడిగా కస్తూరమ్మ, పులిట వాన చెరువు అధ్యక్షుడిగా తులసి బాబు నాయుడు, ఉపాధ్యక్షుడిగా రాజశేఖర్ రెడ్డి, గుండాల వంక చెరువు అధ్యక్షుడిగా నరసింహారెడ్డి, ఉపాధ్యక్షుడిగా కృష్ణయ్య అన్న స్వామి, గండి చెరువు అధ్యక్షుడిగా శ్రీనివాసులు రెడ్డి, ఉపాధ్యక్షుడుగా భాస్కర్ రెడ్డి, అమ్మగారి చెరువుకు అధ్యక్షుడిగా పులిపాటి మధుసూదన్, ఉపాధ్యక్షుడిగా నీరజల ఏకగ్రీవంగా ఎంపికయ్యారు.

## శ్రీకాళహస్తి ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికి సన్మానం



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** తిరుపతికి చెందిన కొత్తపల్లి బాలకృష్ణమ నాయుడు, పోలవరం వెంకట రమణయ్య నాయుడు, వంశీ కృష్ణమ నాయుడు, మద్దు మనోహర్ యాదవ్ లు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని ఊరందూరు ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం చేపట్టే పలు అభివృద్ధి కార్యక్రమాలను గురించి చర్చించుకున్నారు. ఇది పేద ప్రజల ప్రభుత్వమని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పేర్కొంటూ ఎల్లవేళలా నిరుపేదలకు అందుబాటులో ఉంటామని నిష్పక్షపాతంగా సేవలు అందిస్తామని పేర్కొన్నారు.

## మండలంలో ప్రశాంతంగా నీటి సంఘాల ఎన్నికలు



: ఇరిగేషన్ ఏఈ ప్రవీణ్ 14సీటీఆర్50

**పుంగనూరు, మేజర్ న్యూస్:** మండలంలో శనివారం నిర్వహించిన నీటి సంఘాల ఎన్నికల ప్రశాంత వాతావరణంలో జరిగినట్లు ఇరిగేషన్ ఏఈ ప్రవీణ్ మీడియా సమావేశంలో తెలిపారు. 13 చెరువులకు గాను మొత్తం ఏకగ్రీవంగా ప్రెసిడెంట్లు వైస్ ప్రెసిడెంట్లు సభ్యులు మొత్తం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. గ్రామాలలో రైతులు స్వచ్ఛందంగా ఎన్నికలకు పూర్తి సహాయ సహకారాలు అందించారని అన్నారు.

## నీటి సంఘాల ఎన్నికల్లో విజయం సాధించిన టిడిపి



చిల్లకూరు మేజర్ న్యూస్: మండలం పరిధిలోని 22 చెరువులకు శనివారం జరిగిన నీటి సంఘాల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధించింది. గ్రామాల్లో వివిధ చెరువులకు నిర్వహించిన ఎన్నికల్లో టీడీపీ బలపరిచిన అభ్యర్థులు విజయం సాధించడం జరిగింది. ఈ సంపూర్ణ విజయంలో సహకరించిన గూడూరు నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్. పాశిం సునీల్ కుమార్ కి అందరూ ధన్యవాదాలు తెలియజేశారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం



**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** మండలంలోని లింగమనాయుడుపల్లి సమీపంలో పూతలపట్టు -నాయుడుపేట జాతీయ రహదారిపై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎస్.బషీర్ (33) అనే యువకుడు దుర్మరణం చెందాడు. తొట్టంబేడు ఎస్ ఐ ఈశ్వరయ్య కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన నాగూర్ కుమారుడు బషీర్ అనే యువకుడు తమ సమీప బంధువులు చనిపోవడంతో నాయుడుపేటకు తన ద్విచక్ర వాహనంలో బయలు దేరాడు. ఇతడు లింగమనాయుడుపల్లి సమీపానికి వెళ్లగానే రోడ్డుపై ఉన్న రోలర్ ను వేగంగా ఢీ కొన్నాడు. ఈ ఘటనలో బషీర్ అక్కడకక్కడే దుర్మరణం చెందాడు. ఈ ఘటనపై తొట్టంబేడు పోలీసులు కేసు నమోదు చేశారు. బషీర్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం శ్రీకాళహస్తి ప్రభుత్వ ప్రాంతీయ ఆస్పత్రికి తరలించారు.

# శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి దౌర్జన్యం

*(మొదటి పేజీ తరువాయి)*



అధికార దాహంతో అక్రమ కట్టడాలు నిర్మించారు. ఆక్రమణలు తొలగించేందుకు శ్రీకాళహస్తీ మున్సిపాలిటీ అధికారులు వెళితే ఈయన చేసిన గుండాగిరి చూస్తే ప్రజలంతా ముక్కున వేలు వేసుకోవడం జరిగింది. శ్రీకాళహస్తి స్వర్ణముఖి నది ఒడ్డున బఫర్ జోన్ స్థలంలో తన అనుచరుడు అప్పట్లో దర్జాగా నిర్మాణాలు చేపట్టారు. ఇక్కడ అక్రమ కట్టడాలను కూల్చడానికి వస్తే ఆయన తన అనుచరులను వెంట వేసుకుని అక్కడ వీరంగం సృష్టించాడు. శ్రీకాళహస్తి పట్టణంలో స్వర్ణముఖి నదికి రెండు వైపులా కరకట్ట ఉంది. ఓ వైపు దేవస్థానం ఫ్లడ్‌వాల్ నిర్మించగా మరో వైపు ప్రాంతంలో రోడ్డు నిర్మాణం ఉంది. అంతేకాకుండా దేవస్థానికి చెందిన కోట్లాది రూపాయిలు విలువైన స్థలం కూడా ఆనకట్ట పక్కనే ఉంది. సర్వే నెంబర్ 218 ప్రకారం ఇక్కడ 60 అడుగులు రోడ్డు ఉండాల్సి ఉంది. నిబంధనలు ప్రకారం కరకట్ట ఆనుకుని బఫర్ జోన్‌లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టేందుకు వీలు లేదు. శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి అనుచరుడి ప్రైవేటు అతిథి గృహం ఉంది. గత వైకాపా ప్రభుత్వ హయాంలో మాజీ ఎమ్మెల్యే అనుచరుడు నది కరకట్ట ఆనుకుని దర్జాగా నిర్మాణాలు చేపట్టారు. కట్ట ఆనుకునే ఏకంగా ప్రహరి నిర్మాణం కూడా చేపట్టేశారు. ఈ ప్రైవేటు అతిథి గృహంలోనే మాజీ ఎమ్మెల్యే ఇక్కడ నుంచే అన్ని సెటిల్మెంట్లు. ఆయన మాట వినకపోతే బెదిరింపులు. అక్రమ కేసులు బనయించేవాడు. వైయస్సార్ పార్టీ ఐదేళ్ల అధికారంలో ఆయన అనుచరుడు నది ఆనుకుని తన సామ్రాజ్యాన్ని పూర్తిగా విస్తరించాడు. అది ఏ స్థాయికి కంటే బఫర్ జోన్ దాటి నిర్మాణాలు చేపట్టేలా. కరకట్టకు ఆనుకుని ఏకంగా ప్రహరీ నిర్మాణాన్ని చేపట్టి వసతి గృహాన్ని విస్తరించాడు. వచ్చే వారి కోసం సుందరీకరణ చేపట్టి కార్లు లోపల ఉండేందుకు నిర్మాణాలు చేయడం జరిగింది. అప్పట్లో ఈ నిర్మాణాలపై ఎన్నో ఫిర్యాదులు వచ్చినా అధికారం అండతో ఈ ప్రాంతం వైపు ఒక్క అధికారిని కూడా అడుగు పెట్టనీయలేదు. ఎవరైనా ఇదేమని ప్రశ్నిస్తే ఇదే వసతి గృహానికి తీసుకు వచ్చి వారిని చావబాది పంపిన ఘటనలు కూడా ఉన్నాయనే ఆరోపణలు ఉన్నాయి. ఎన్డీఏ కూటమి ప్రభుత్వ%శీ% రావడంతో శ్రీకాళహస్తి పట్టణం రాజీవ్‌నగర్‌లో భూ ఆక్రమణలు. కబ్జాలపై దృష్టి పెట్టింది. దీనికితోడు ప్రజలు నుంచి భారీ స్థాయిలో ఫిర్యాదులు రావడంతో రాజీవ్‌నగర్‌లో ఇటీవల అక్రమ కట్టడాలు. నిర్మాణాలు తొలగించారు. దేవస్థానం ప్రాంతంలో ఇటీవల రోడ్డు పైకి వచ్చిన వాటిని జేసీబీలతో తీయించారు. నది కరకట్ట వద్ద కూడా బఫర్ జోన్‌లో నిర్మించిన గోడతో పాటు. దేవస్థానం స్థలంలో చేపట్టిన ఆక్రమణలను తొలగింపు కోసం శ్రీకాళహస్తి మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు శనివారం ఆక్రమణలు చోటుకు వచ్చి తొలగింపు ప్రారంభించారు.

**మాజీ ఎమ్మెల్యే వీరంగం...**

తన అనుచరుడి నిర్మాణాలు తొలగిస్తున్న విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి అనుచరులు, మంది మార్బలంతో సంఘటన స్థలం వద్దకు వచ్చి హంగామా సృష్టించాడు. తొలగిస్తున్న జేసీబీ పైకి వెళ్లి వాహన డ్రైవర్‌ను బెదిరించి దానికి అడ్డంగా కూర్చుని ఎవరొస్తాడో రండి రా. తెల్చుకుందామంటూ సవాళ్లు విసిరాడు. తన శవాన్ని కదిలించాకే నిర్మాణాలను తొలగించాలంటూ భయభ్రాంతులకు గురిచేశాడు. అధికారులను బండబూతులు తిడుతూ వీరంగం సృష్టించాడు. ఎంత దమ్ముంటే మా జోలికి వస్తారు. మీ అందరి అంతు చూస్తా. అందర్ని జైలుకు పంపిస్తా. ఎవరూ ఉద్యోగం చేయలేరు. నోటీసు ఎందుకు ఇవ్వలేదని, ఇవ్వకుండా ఎలా తొలగిస్తారంటూ నోటికి వచ్చినట్లు అధికారులను మాట్లాడటమే కాకుండా దీనికి సంబంధించిన అధికారులందర్ని జైలుకు పంపుతా. అంటూ ఆవేశంతో ఊగిపోయాడు. తన అనుచ రులందర్ని వెంట పెట్టుకుని గంటలు పాటు అక్కడ వీరంగం సృష్టించాడు. అధికారులు ఈ విషయాన్ని శ్రీకాళహస్తి మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన సంఘటన స్థలంకు వచ్చి అక్కడ నిర్మాణం చేపట్టిన వైకాపా అనుచరుడికి అక్రమణ గురించి తెలియజేశాడు. శ్రీకాళహస్తి పట్టణం స్వర్ణముఖి నది బఫర్ జోన్‌లో కబ్జాలకు పాల్పడ్డారని అందుకే తొలగిస్తానమంటూ కమిషనర్ వారికి తెల్చిచెప్పాడు. తమకు నోటీసు ఇవ్వలేదని నోటీసు ఇస్తే సమాధానం చెప్పతామని జేసీబీలతో వస్తే చూస్తూ ఊరుకో బోమని చెప్పడంతో ఆయన విషయాన్ని శ్రీకాళహస్తి ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లారు.

**శ్రీకాళహస్తిలో అందరి ఇళ్లు తొలగిస్తా....**

మా నిర్మాణం జోలికి వచ్చి కూల్చివేస్తే శ్రీకాళహస్తిలో ఒక్క ఇళ్లు కూడా ఉండనీయకుండా చేస్తాను. అందర్ని ఇళ్లు కూల్చేస్తా. ఇదీ మాజీ ఎమ్మెల్యే శనివారం అందరి ముందు చేసిన బెదిరింపులు నోటికి ఏది పడితే అది మాట్లాడి ఎన్నికలల్లో చిత్తుగా ఓడిపోయినా ఆయనలో ఇంకా మార్పు కనిపించడం లేదని పలువురు శ్రీకాళహస్తి పట్టణం మేధావులు. వివిధ పార్టీలు నాయకులు. ప్రజలు చర్చించుకుంటున్నారు. శ్రీకాళహస్తిలో కట్టిన కట్టడాలన్ని అక్రమమేనని అందరి ఇళ్లు తొలగిస్తానంటూ మాట్లాడంపై ఇటు ప్రతిపక్షాలు, అధికారపక్షం తీవ్రస్థాయిలో మండిపడ్డారు. శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆయన ఆక్రమించి నిర్మాణాలు చేపట్టి. విక్రయాలు చేసి లక్షల రూపాయలు సంపాదించారు. ప్రజలందరివి ఆక్రమణలే అంటే ఎలాగంటూ పలువురు ప్రశ్నించారు. అందరవి సక్రమంగానే ఉన్నాయని నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలంటూ ఆయనకు సూచించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని ఐదేళ్లలో కాలంలో దోచేసి అక్రమంగా నిర్మాణాలు చేపట్టింది కాకుండా. అందరి ఇళ్లు కూల్చేస్తామని బెదిరించడం మంచి పద్దతి కాదన్నారు. ఎక్కడా ఎవరూ ఆక్రమణలకు పాల్పడ లేదని అలా ఉంటే అధికారులు పరిశీలించి చర్యలు తీసుకుంటారని నోటికి వచ్చింది మాట్లాడితే ఎవరూ ఊరుకోరని ఈ సందర్భంగా పలువురు ఆయను హెచ్చరించారు. ఇప్పటికైనా వైయస్సార్ పార్టీ నాయకులు వాస్తవాలు గ్రహించి స్వర్ణముఖి నది స్థలాలను కాపాడే విధంగా చర్యలు తీసుకోవాలని హితవు పలికారు.

## జనవరి 10 నుండి 19 వరకు వైకుంఠ ద్వార దర్శనాలు

*(మొదటి పేజీ తరువాయి)*

అనుమతిస్తారు కానీ దర్శనం చేసుకునే అవకాశం ఉండదు. చంటి బిడ్డలు, వృద్ధులు, దివ్యాంగులు, రక్షణ శాఖ, ఎన్ఆర్ఐ మొదలైన విశేష దర్శనాలు ఈ పది రోజుల పాటు రద్దు. ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా వీఐపీ బ్రేక్ దర్శనాలు పది రోజుల పాటు రద్దు. భారీ క్యూలైన్లు నివారించి గరిష్ట సంఖ్యలో భక్తులకు వైకుంఠ ద్వార దర్శనాలు చేయించేందుకు ఏర్పాట్లు. గోవిందమాల ధరించిన భక్తులకు ఎలాంటి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు ఉండవు. దర్శన టోకెన్లు/టికెట్లు ఉన్న భక్తులను మాత్రమే దర్శనాలకు అనుమతిస్తారు. భక్తులకు కేటాయించిన టైంస్లాట్ ప్రకారమే క్యూలైన్ల వద్దకు చేరుకోవాలని సూచన. మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ బ్యూరోక్రాట్లు, మాజీ చైర్మన్ లను వైకుంఠ ఏకాదశి రోజున దర్శనాలకు అనుమతించబడరు. 11 నుండి 19వ తేది వరకు వీరిని దర్శనాలకు అనుమతిస్తారు. 3వేల మంది యువ శ్రీవారి సేవకులను, అవసరమైన మేరకు యువ స్కౌట్స్ గైడ్స్ ను నియమించుకుని వారి సేవలను క్యూలైన్ల నిర్వహణకు వినియోగించుకోవడం జరుగుతుంది.

# మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై అవగాహన సదస్సు

*(మొదటి పేజీ తరువాయి)*

మోసపూరిత ఫోన్ కాల్‌గా గుర్తించాలని అలాగే ఎవరైనా చిన్న పిల్లల అశ్లీల వీడియో లు, చూడటం మరియు ఇతరులకు పంపడం కూడా శిక్ష అర్హులని తెలిపరు. అదేవిధంగా తల్లిదండ్రులు పిల్లలతో మాట్లాడుతూ వారితో సమయం గడపాలని, పిల్లలకు నైతిక విలువలు సత్ప్రవర్తన నేర్పించి, నీతిని బోధించాలని, సమయస్ఫూర్తిగా సరదాగా గడపాలని తెలిపారు. ప్రస్తుత సమాజంలో జాగ్రత్తగా ఉండి కుటుంబ పరిస్థితులు చదువు యొక్క ఆవశ్యకత పిల్లలకు తెలపాలని కోరారు. ముఖ్యంగా అత్యాశకు పోయి సైబర్ నేరగాళ్ళు మాటలకు ప్రలోభ పడి వ్యక్తిగత సమాచారం గానీ, అధార్ కార్డు మరియు పాన్ కార్డు వంటి వివరాలను ఎట్టి పరిస్థితుల్లో అపరిచిత వ్యక్తులకు తెలియపరచకుండా ఉండాలని సూచించారు. మహిళలకు తనకు తానే సమస్యలను ఎదుర్కొని మదన పడ వద్దని మీరు ఎదుర్కొంటున్న ఎలాంటి సమస్యలైనా పరిష్కరించడానికి మేము ఉన్నామని సమాచారాన్ని డయల్ 112 లేదా వాట్సాప్ 8099999977 నంబర్లకు సమాచారం అందిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటారని మహిళా రక్షక్ పోలీసులు తెలియపరిచారు.

# బాల్య వివాహాలను అరికడదాం

**- శ్రీకాళహస్తి సీనియర్ జడ్జి శ్రీనివాసులు నాయక్**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** బాల్యవివాహాల వ్యతిరేక పోరాటాల సమితి ఆధ్వర్యంలో శనివారం శ్రీకాళహస్తి కోర్టు ప్రాంగణంలో 12వ జిల్లా జడ్జి శ్రీనివాసులు నాయక్ బాల్య వివాహాలను అరికడదాం బాల బాలికలకు బాసటగా నిలుద్దాం అనే పోస్టర్ను ఆవిష్కరించడం జరిగింది. ఈ పోస్టర్ యొక్క ముఖ్య ఉద్దేశం ఆంధ్రప్రదేశ్లో బాల్య వివాహం అరికట్టి మహిళలను చైతన్యవంతులు చేయడమే లక్ష్యంగా పెట్టుకుని, 2004 నుండి ఎన్నో పోరాటాలు నిరంతరం చేస్తూ బాల్వివాహాలను అరికడుతూ, బాలికల యొక్క భవిష్యత్తుకే బాసటగా నిలుస్తున్న బాల్య వివాహ వ్యతిరేక పోరాట సమితి చేస్తున్న కృషిని జడ్జిగారు అభినందించారు.. ఇలా ప్రతి ఒక్కరు పనిచేసి బాల్యవివాహాలను అరికట్టినట్టయితే మహిళలు ఎక్కువ శాతం విద్యావంతులు అయ్యే అవకాశం ఎక్కువగా ఉందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యానాద సంఘం అధ్యక్షులు చందమామల కోటయ్య, జై భీమ్ ఆర్మీ వ్యవస్థాపకులు పులి శ్రీకాంత్, లోకాదత్ సభ్యులు అడ్వకేట్ మల్లికార్జున్, సుబ్రహ్మణ్యం, వేణు, చెంచురామిరెడ్డి, ఈశ్వరయ్య, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# గుంతల మయమైన రోడ్లు పట్టించుకోని ప్రభుత్వ అధికారులు



**పూతలపట్టు మేజర్‌న్యూస్:** మండలంలో పి కొత్తకోట నుండి పోటుకనుమ, పేట మిట్ట వెళ్లే రోడ్లు గుంతల మయం అయింది ఈ రోడ్ లో ప్రయాణం చేయాలంటే వాహన సోదరులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ రోడ్లలో వెళుతుండగా ద్విచక్ర వాహనాలు గుంతలలో వెళ్ళటం వలన అదుపుతప్పి ప్రమాదాలు కూడా జరిగాయి అని వాహన సోదరులు చెబుతున్నారు. కాబట్టి దీనిని స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# ప్రభుత్వ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణం



**చౌడేపల్లి మేజర్‌న్యూస్:** మండలంలోని శెట్టిపేట గ్రామపంచాయతీ శెట్టిపేట గ్రామపంచాయతీ కార్యాలయం నుండి వినాయకుని గుడి వరకు సి.సి రోడ్డు నిర్మాణము చేపట్టారు. ఈ సిసి రోడ్డును కొత్తిండ్లుకు చెందిన మురళీమోహన్ రాజు కాంట్రాక్ట్ తీసుకొని చేయిస్తున్నట్లు గ్రామస్థులు తెలియజేశారు.

# కృష్ణాపురం జలాశయం అధ్యక్షులుగా అన్నమలై



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలోని అమ్మపల్లి పంచాయతీలో ఉన్న కృష్ణాపురం జలాశయం సాగునీటి సంఘాల ఎన్నిక శనివారం జరిగింది. ఈ ఎన్నికల్లో కృష్ణాపురం జలాశ అధ్యక్షులుగా అన్నమలై, ఉపాధ్యక్షులుగా గోవింద నాయుడు ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ కృష్ణాపురం జలాశయం అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని, ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నుకున్న సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వ విప్ థామస్‌కు సన్మానం



**కార్వేటినగరం మేజర్‌న్యూస్ :** మండలంలోని ఆర్ కె వి బి పేట గ్రామపంచాయతీ తెలుగుదేశం నాయకులు ప్రభుత్వ విప్ మరియు జీడీ నెల్లూరు ఎమ్మెల్యే డా. వి.ఎం థామస్ గారిని చెన్నై లో కలవడం జరిగింది. అన్ని సమస్యలను త్వరలో పరిష్కరిస్తారని నాయకులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి చెంగల రాయులు, మండల యువత ఆర్గనైజేషన్ కార్యదర్శి ఢిల్లీ బాబు రెడ్డి, పార్టీ క్రియాశీలక నాయకులు నాగభూషణం రెడ్డి, సతీష్, ముని పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువతి దుర్మరణం



**తొట్టంబేడు, మేజర్ న్యూస్:** పూతలపట్టు–నాయుడుపేట జాతీయ రహదారిపై శ్రీకాళహస్తి పట్టణ శివారు వీఎంపల్లె సమీపంలో వంతెనపై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో నెల్లూరు జిల్లాకు చెందిన హేమలత(22) అనే యువతి దుర్మరణం చెందింది. శ్రీకాళహస్తి రెండవ పట్టణ సీఐ వెంకటేశులు కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. నెల్లూరు జిల్లా జలదంకి పట్టణానికి చెందిన బండ్లమూడి చంద్రమౌళి కుమార్తె బండ్లమూడి హేమలత అనే యువతి తన బంధువుతో కలసి ద్విచక్ర వాహనంలో తిరుపతి నుంచి నెల్లూరు వైపు వెళుతూ శ్రీకాళహస్తి పట్టణ శివారు వీఎంపల్లె సమీపంలో గల వంతెనపై ఇదే మార్గంలో వెళుతున్న లారీని ఓవర్ టేక్ చేశారు. ఈ సమయంలో హేమలత వద్ద ఉన్న బ్యాగు లారీకి తగులుకుంది. దీంతో ఆమె లారీ వెనుక చక్రాల కింద పడటంతో అక్కడక్కడే దుర్మరణం చెందింది. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి వెళ్లారు. హేమలత భౌతిక కాయాన్ని పోస్టుమార్టం నిమిత్తం శ్రీకాళహస్తి ప్రభుత్వ ప్రాంతీయ ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై శ్రీకాళహస్తి రెండవ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సాగు నీటి సంఘాల ఎన్నికలు ప్రశాంతం



**గూడూరు, మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలో సాగు నీటి సంఘాలకు జరిగిన ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. అసెంబ్లీ ఎన్నికల అనంతరం మొదటగా నిర్వహించిన సాగు నీటి సంఘాల ఎన్నికలు ప్రజల ఆదరాభిమానాలు ఏమాత్రం తగ్గ లేదనడానికి నిదర్శనమని చెప్పవచ్చు. నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల పరిధిలో నూరు శాతం ఫలితాలు తెలుగుదేశం పార్టీకి అనుకూలంగా రావడం విశేషం. శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ అన్ని మండలాల నాయకులు కార్యకర్తలకు మందస్తుగా సమీక్ష నిర్వహించడం ఫలితాలపై దిశా నిర్ధేశం చేయడం సత్ఫలితాలనిచ్చింది. నియోజకవర్గ పరిధిలోని చెరువులు స్థితిగతులు తీసుకోవల్సిన చరన్యలను నీటి పారుదల శాఖ అధికారులతో చర్చించి వారికి తగు సూచనలు జారీ చేశారు. దీంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నాయకులు తమ తమ పరిధిలోని నీటి సంఘాలను ఏకగ్రీవం చేయడంలో సఫలీకృతం అయ్యారు. నియోజకవరగ్ పరిధిలోని గూడూరు పరిధలో 14 చెరువులు, చిల్లకూరు పరిధిలో 22 చెరువులు, కోట పరిధిలో 20 చెరువులు, వాకాడు పరిధిలో 19 చెరువులు, చిట్టమూరు పరిధిలోని 30 చెరువులు కడపటి వార్తలు అందే సమయానికి దాదాపుగా ఏకగ్రీవం అయ్యాయి. గూడూరు మండల పరిధిలోని చెరువులకు మండలాధ్యక్షుడు వెంకటేశ్వరాజు, చిల్లకూరులో నానాజి, వెంకటేశ్వర్లురెడ్డి, కోటలో దశరథరామిరెడ్డి, వినోద్‌రెడ్డి, జలీల్ అహ్మద్. మదుయాదవ్, వాకాడు మండలంలో మధుసూదన్‌రెడ్డి, చిట్టమూరులో కిషోర్‌నాయుడు తదితరులు ఎంఎల్‌ఏ సూచనలు మేరకు వ్యూహాత్మకంగా వ్యవహరించి నీటి సంఘాల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయానికి కృషి చేశారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం

**- విజయం విద్యాసంస్థల అధినేత తేజోమూర్తి**

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరిక దారుఢ్యం సాధ్యం అవుతుందని విజయం విద్యాసంస్థల అధినేత తేజం మూర్తి పేర్కొన్నారు. శనివారం నగరం లోని స్థానిక సుందర రాజపురం సి.బి.యస్.ఇ పాఠశాల నందు వార్షిక క్రీడోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు వివిధ క్రీడా పోటీలను నిర్వహించి విజేతలను ఎంపిక చేశారు. విద్యార్థులు మార్చ్ ఫాస్ట్, మాక్ డ్రిల్, లెస్యూమ్స్, ఉలాహుప్స్, కరాటి, యోగ మొదలైన వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు చేసి అతిథులను ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిత్తూరు జిల్లా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నిత్యబాబు గౌరవ అతిథిగా విజయం బిజినెస్ స్కూల్ ప్రిన్సిపల్ జయంత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "క్రీడలు అనేవి కేవలం ఉల్లాసం కోసం మాత్రమే కాక మానసిక, శారీరక దృఢత్వం కోసం కూడా ఎంతో ఉపకరిస్తాయని ప్రతి ఒక్కరూ క్రీడలు, యోగా వంటివి తమ నిత్యజీవితంలో భాగం చేసుకుంటే జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని తెలియజేశారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను తప్పక పాటించాలని" సూచించారు. క్రీడా పోటీలలో విజేతలకు ప్రశంసాపత్రాలు, బహుమతులు ప్రధానం చేసి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యకులు డాక్టర్ తేజోమూర్తి మాట్లాడుతూ "విద్యార్థులు 18 ఏళ్లకే ప్రపంచ చాంపియన్ గా నిలిచిన గుకేష్ వంటి మేటి క్రీడాకారులను ఆదర్శంగా తీసుకోవాలని ఉత్సాహవంతులైన విద్యార్థులను మంచి క్రీడాకారులుగా తయారు చేయుటకు తమ వంతు సహకారం తప్పక అందిస్తామని" హామీ ఇచ్చారు. అనంతరం పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ శైలజ మూర్తి మాట్లాడుతూ "విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు నాణ్యమైన క్రీడలు, ఆరోగ్యం కూడా ముఖ్యమని రాము అటువంటి ఒత్తిడి లేని విద్యకి ప్రాధాన్యమిస్తున్నామని, విద్యార్థులు అన్ని రంగాలలో నైపుణ్యం సాధించాలని" కోరుతూ ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం.బి.కౌసల్య, పాఠశాల పీఠటీలు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





# పునాది బలంగా ఉంటే మంచి ఫలితాలు సాధించవచ్చు

**- స్టేట్ అబ్జర్వర్ అపర్ణ**

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండల ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులు భాషా, గణితంలో పునాది బలంగా ఉంటేనే అద్భుతమైన ఫలితాలు సాధించగలరని స్టేట్ అబ్జర్వర్ అపర్ణ వెల్లడించారు. శనివారం మండలంలోని మేడ్జ్ స్కూల్లో జరుగుతున్న ఆరు రోజుల శిక్షణా ముగింపు కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయులందరూ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం అసిస్టెంట్ అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ మధు మాట్లాడుతూ నేర్చుకున్న అంశాలన్నింటినీ తరగతి గదిలో అన్వాయించాలని ఉపాధ్యాయులను కోరారు. ఈ క్రమంలోనే టి.ఎల్.ఎం మేలా నిర్వహించి ఉపాధ్యాయులకు బహుమతులు అందజేశారు. శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులందరికీ సర్టిఫికెట్స్‌ని అబ్జర్వర్స్ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కేఆర్పీలు, డిఆర్పీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# భారతీయ జనతా పార్టీ శ్రీకాళహస్తి శ్రీరామ్ నగర్ కాలనీ శక్తి కేంద్ర బూత్ అధ్యక్షులు ఏకగ్రీవ ఎన్నిక

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి భారతీయ జనతా పార్టీ 107, 109,110 శ్రీరామ్ నగర్ కాలనీ శక్తి కేంద్ర బూత్ అధ్యక్షులు ఎన్నిక సమావేశాన్ని శక్తి కేంద్ర ఇంచార్జ్ కండ్రిగ ఉమా ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా తిరుపతి జిల్లా బిజెపి అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అనేక సంస్థగత విషయాలని చర్చించి పోలింగ్ బూత్ కమిటీ యొక్క విశిష్టతను దాని యొక్క పటిష్టతను తెలియజేశారు. తదనంతరం అందరి ఆమోదంతో ఏకగ్రీవంగా మూడు పోలింగ్ బూత్ లకు అధ్యక్షులుగా ప్రియాంక, అరుణ,లక్ష్మి లను నియామకం జరిగి పిమ్మట వారిని చంద్రప్ప. కండ్రిగ ఉమా శాలువా పూలమాలతో సత్కరించి పోలింగ్ బూత్ లో పురవీధులలో బిజెపి నాయకులు. కార్యకర్తలతో కలిసి ఊరేగించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు ఉమా సింగ్ ,సాయి కుమారి, జ్యోతి, మమత, బిజెపి కార్యకర్తలుతో ఊరేగింపు చేయడం జరిగింది.





## మాంబట్టు చెరువు సాగునీటి సంఘం అధ్యక్షులుగా చిల్లకూరు సురేష్ రెడ్డి

**– తడ మండలమంలోని అన్ని సాగునీటి సంఘాలు ఏకగ్రీవంగా ఎన్నిక**

**తడ, మేజర్‌న్యూస్:** మండలంలో సాగునీటి సంఘాల ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి మండల పరిధిలో 18 గ్రామాలు ఉండగా 16 గ్రామాలకు సాగునీటి సంఘం ఎన్నికలు నిర్వహించారు రెండు గ్రామాలకు మాత్రం చెరువులు లేనందువల్ల సాగునీటి సంఘం నోటిఫికేషన్ విడుదల కాలేదు 16 సాగునీటి సంఘాలకు ఏకగ్రీవంగా అధ్యక్షులను ఉపాధ్యక్షులను ఎన్నుకోవడం జరిగింది ఎన్నిక కాబడిన అధ్యక్షులకు ఉపాధ్యక్షులకు డైరెక్టర్లకు ఇరిగేషన్ అధికారులచే సాగునీటి సంఘం ప్రతినిధులుగా సర్టిఫికెట్ అందజేశారు సూళ్లూరుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, ఆశీస్సులతో తడ మండల టిడిపి అధ్యక్షులు కామిరెడ్డి మురళి రెడ్డి ఆధ్వర్యంలో మండలంలో ఏకగ్రీవాల పర్వం కొనసాగింది మాంబట్టు సాగునీటి సంఘం అధ్యక్షులుగా చిల్లకూరు సురేష్ రెడ్డి, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఉపాధ్యక్షులుగా మన్నెం మునేయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు సాగునీటి సంఘం ఎన్నికలకు ఇరిగేషన్ ఏఈ కస్తూరి మండల పరిధిలోని అన్నీ సాగునీటి సంఘాల ఎన్నికలకు ఏర్పాట్లు చేశారు గ్రామ రెవెన్యూ అధికారి చలపతి పర్యవేక్షణలో ఎన్నికలు నిర్వహించారు మాంబట్టు, ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తోగురు రమణయ్య, వేనాటి బాలిరెడ్డి, కామిరెడ్డి పాండురంగారెడ్డి, కామిరెడ్డి వెంకు రెడ్డి, తోగురు సురేంద్రబాబు సాగునీటి సంఘం డైరెక్టర్లు అధికారులు పాల్గొన్నారు.

# కాణిపాకం ఆలయంలో అయ్యప్ప భక్తులు రద్దీ

**ఐరాల మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి ఆలయంలో శనివారం వేకుజమానుంచే అయ్యప్ప స్వామి భక్తులు క్యూలైన్లలో స్వామివారి దర్శనం కోసం బారులు తీరినారు. భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండాఆలయ ఈఓ కె.పెంచల కిషోర్ ముందు జాగ్రత్త చేయగా తగు చర్యలు తీసుకున్నారు. శ్రీ స్వామివారి ఆలయమునకు పోటెత్తుతున్న అయ్యప్పస్వాముల భక్తుల తాకిడి, శబరిమలై తలపిస్తున్న కాణిపాకం,కార్తీక మాసం కావడంతో శబరిమలై వెళ్లే అయ్యప్ప స్వామి భక్తులు వారు ముందుగా కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామివారిని దర్శనం చేసుకుకొని తరువాత శబరమలై కి వెళ్లడం అనువాయితిగా మారింది. అందులో భాగంగా నే ఆలయ పార్కింగ్ ప్రదేశాలు దేవస్థానం పరిసరాల్లో అయ్యప్ప భక్తులతో సందడి వాతావరణం, ఉదయం నుంచి రోడ్లలో బారులు తీరుతున్న భక్తులు, దేవస్థానం వారు అయ్యప్ప భక్తులకు పార్కింగ్ ప్రదేశాల్లో స్నానలు తగిన సౌకర్యాలను ఆలయ అధికార్లు ఏర్పాటు చేశారు.

**కాణిపాకం వరసిద్ధునికి 300 చాపలు విరాళం**

కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి ఆలయానికి కర్ణాటక రాష్ట్రం ముల్ బాగుల్ గు చెందిన రమేష్ అనేదాత 300 చాపలు ను శనివారం విరాళంగా అందజేశారు. ఈ చాపలను సంకటహర చతుర్థి వ్రతం పూజ చేసుకునే వారికి వినియోగించుకునేందుకు అందజేశారు. ఈ విరాళ ధాత ఆలయ సంప్రదాయ ప్రకారం దాత వారి మిత్రబృంద దేవస్థానం కార్యాలయం నందు ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, ఈఈ వెంకటనారాయణకి అందజేశారు. ఈవిరాళ ధాతకు స్వామివారి దర్శన భాగ్యం కల్పించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.





## అరుణ అవినీతిపై సమగ్ర విచారణ చేపిస్తాం : టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్

**చిత్తూరు అర్బన్ మేజర్‌న్యూస్:** చిత్తూరు మాజీ మున్సిపల్ కమిషనర్ డా " అరుణ చేసిన అక్రమాలపై సమగ్ర విచారణ చేపిస్తామని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం నగరం లోని స్థానిక టిడిపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ మాట్లాడుతూ చిత్తూరు మాజీ మున్సిపల్ కమిషనర్ అరుణ వైకాపా నాయకుల ప్రోద్బలం తోనే కోట్లాది రూపాయల అవినీతికి పాల్పడ్డారని అన్నారు. చిత్తూరు మున్సిపల్ కార్యాలయం చరిత్రలో ఏ కమిషనర్ ఇంతటి అవినీతికి పాల్పడలేదని, వైకాపా నాయకుల అండదండలతో చిత్తూరు మాజీ మున్సిపల్ కమిషనర్ అరుణ తన హయాంలో దాదాపు 30 కోట్ల రూపాయల మున్సిపాలిటీ నిధుల్ని అడ్డగోలుగా వైసిపి నాయకులకి ఖాతాలోకి మళ్ళించిందని, డీజిల్ , భోజనాలు , వాహనాల రిపేర్లు పేరుతో, తప్పుడు లెక్కలను చూపుతూ,. ట్రేడ్ లైసెన్స్ వసూలు, ఇంటి పన్నుల వసూలు అక్రమాలు, కొత్త ఇల్లు నిర్మాణం అనుమతి కోసం లంచాలు వసూలు, అక్రమ నిర్మాణాల నుండి వసూళ్లు వంటి విధానాలతో భారీ స్థాయిలో అవినీతికి పాల్పడడం జరిగిందని, అనుమతి లేకున్నా ఇంజనీరింగ్ శాఖ పనుల్ని వైసీపీ కార్యకర్తలకి కట్టబెట్టి పెద్ద ఎత్తున కమిషన్లు దండుకుందని, ప్రస్తుతం విచారణ ప్రారంభంతో విస్తూ పోతున్న అంశాలు వెలుగుచూస్తున్నాయని.



మాజీ కమిషనర్ అరుణ తాను ఉంటున్న క్వార్టర్స్ లో లక్షలాది రూపాయల ప్రజాధనాన్ని మున్సిపాలిటీ నిధుల్ని వెచ్చించి అత్యంత ఖరీదైన ఫర్నిచర్ , నూతన నిర్మాణాలు చేసుకున్నారన్నారు. గతంలో ఆమె పంచాయతీ రాజ్ విభాగం నుండి డిప్యూటేషన్ పై వచ్చి చేసిన అవినీతి కారణంగా కిందిస్థాయి సిబ్బంది బలవుతున్నారన్నారు . ప్రధానంగా మునిసిపల్ కార్యాలయంలో అత్యంత కీలకమైన విభాగాలైన టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్, రెవెన్యూ, హెల్త్ విభాగంలో జరిగిన దోపిడీ బందిపోటు దొంగల్ని మించిపోయిందన్నారు. మాజీ కమిషనర్ అరుణ అధికారంలో ఉండగా కొందరు అధికారులు వాటాలు వేసి మున్సిపాలిటీని పంచుకున్నా రన్నారు. దొంగలు దొంగలు ఊర్లు పంచుకున్నట్టు చిత్తూరు మున్సిపాలిటీని వైసీపీ నాయకులు, మున్సిపల్ కమిషనర్ పంచుకున్నారన్నారు . బదిలీపై వెళుతూ కూడా మున్సిపాలిటీకి సంబంధించిన కీలకమైన రికార్డ్స్ ను మాయం చేయటం మరొక పెద్ద నేరం అవుతుందని, ఆమె చేసిన అవినీతిపై శాఖ పరమైన విచారణ కాకుండా సిబిసిఐడి చే కానీ ఏసీబీ చేత విచారణ చేయించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవిస్తామన్నారు. ఈ మీడియా సమావేశంలో టిడిపి పూతలపట్టు నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షుడు ధరణి ప్రకాష్, తవణంపల్లి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మధు యాదవ్, టిడిపి నాయకులు జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## 16 నుండి"ధనుర్మాస ప్రత్యేక బస్సు యాత్ర"

**-డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ వెల్లడి**

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** ధనుర్మాసాన్ని పురస్కరించుకుని ఈనెల 16 నుండి జనవరి 15 వరకు జిల్లాలోని ప్రముఖ ఆలయాల సందర్శన కోసం "ధనుర్మాస ప్రత్యేక బస్సు యాత్ర"పేరుతో ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తున్నామని ఏపీఎస్ఆర్టీసీ తిరుపతి జిల్లా ఇంచార్జ్ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ పి.విశ్వనాథ్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇందులో అత్తిరాల, నందలూరు, ఒంటిమిట్ట, దేవుని కడప, పుష్పగిరి, పెంచలకోన, రంగనాథ గుడి, నరసింహకొండ, వేణుగోపాలస్వామి గుడి, నారాయణవనం, నాగలాపురం, సురుటుపల్లి, గోల్డెన్ టెంపుల్, కాంచీపురం, శ్రీనివాస మంగాపురం, వాల్మీకిపురం, తరిగొండ, కదిరిలోని ఆలయాల దర్శన నిమిత్తం భక్తులకు ఆర్టీసీ సేవలు అందిస్తుందని అన్నారు.ఇవే కాకుండా ఇతర ఆలయాలకు కూడా భక్తుల కోరిక మేరకు ప్రత్యేకంగా అద్దె ప్రాతిపదికన బస్సులను ఇవ్వబడుతుందని అన్నారు.మరిన్ని వివరాల కోసం తిరుపతి డిపో మేనేజర్ 9959225670, అలిపిరి 9959225671, మంగళం 7893723453, శ్రీకాళహస్తి 9959225673, పుత్తూరు 9959225680, సత్యవేడు 9959225682, గూడూరు 9959225644, సూళ్లూరుపేట 9959 225 646 వెంకటగిరి 9959225647, వాకాడు 9959225644 డిపో మేనేజర్ల నెంబర్లను సంప్రదించాల్సిందిగా ఆయన కోరారు.

## సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్యే ఎస్సీవి నాయుడు

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. ఆంధ్రప్రదేశ్ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ లతో శ్రీకాళహస్తి నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు ఎస్సీవి నాయుడు. మాజీ ఎమ్మెల్యే సత్రవాడ ముని రామయ్య కుమారుడు సత్రవాడ ప్రవీణ్. వారి అనుచరులు శనివారం భేటీ కావడం జరిగింది. చంద్రబాబు నాయుడుని కార్యాలయంలో నారా లోకేష్ నీ వారి స్వగృహంలో కలవడం జరిగింది. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం పాలక మండలిపై చర్చించడం జరిగిందని మాజీ ఎమ్మెల్యే సత్రవాడ ముని రామయ్య కుమారుడు సత్ర వాడ ప్రవీణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గోగినేని భాస్కర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.





## 18 సాగునీటి సంఘాలకు చైర్మన్ పదవులు ఏకగ్రీవం

**- ఒక సంఘానికి ఎన్నికలు వాయిదా**

**వాకాడు, మేజర్‌న్యూస్:** మండలంలోని శనివారం 18 సాగునీటి సంఘాలకు చైర్మన్ పదవులు టిడిపి మద్దతు దారులకే ఏకగ్రీవం అయ్యాయి. మండలంలోని ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో 19 చెరువు సంఘాల చైర్మన్లు ఉండగా కొండాపురం గ్రామంలో అన్నచెరువు సంఘం చైర్మన్ పదవి కోసం టిడిపి వర్గంలోనే సీనియర్ పార్టీ నాయకుడు నాకు కావాలని, అదే పార్టీలో కొనసాగుతున్న మరో టిడిపి నాయకుడు కావాలని ఇరువురు నాయకుల మధ్య నువ్వు నేనా అన్నట్టుగా ఉండడంతో టిడిపి పార్టీ సీనియర్ నాయకులు, పెద్దలు జోక్యం చేసుకుని సర్దుబాటు చేసిన ఆ ఇరువురు నాయకులు సర్దుబాటు కాకపోవడంతో అన్నా ట్యాంక్ చైర్మన్ పదవి వాయిదా పడింది. మిగిలిన 18 సాగునీటి సంఘాల చైర్మన్లు టిడిపి మద్దతుదారులకే ఏకగ్రీవం అయింది.

## లోక్ అదాలత్ లో 685 కేసుల పరిష్కారం

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** జాతీయ లోక్ అదాలత్ వివిధ రకాల కేసుల సందర్భంగా శనివారం స్థానిక ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఆధ్వర్యంలో కోర్టు ప్రాంగణంలో 685 కేసులు పరిష్కాం మైనట్లు న్యాయమూర్తి ఎస్ అనిల్ కుమార్ తెలిపారు. అందులో ఎస్ టి సి కేసులు 66 క్రిమినల్ కేసులు 32 ఎక్సైజ్ కేసులు 25 సివిల్ కేసులు నాలుగు బ్యాంక్ కేసులు ఏడు బిఎస్ఎన్ఎల్ కేసులు 11 పరిష్కార మైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కక్షిదారులు లోక్దాలత్నం సద్వినియోగం చేసుకొని ఇరువురు గెలిచి సంతోషంగా జీవితాన్ని సాగించాలని కోరారు. లోకదాలత్ అనేది ఒక మంచి ప్లాట్ఫార్మని ప్రతి ఒక్కరూ దీన్ని సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. క్షణిక ఆవేశంలో తీసుకున్న తొందరపాటు నిర్ణయాల వల్ల జీవితాల వల్ల మానవ సంబంధాలు పూర్తిగా తెగిపోతున్నాయని దయచేసి ఎవరు కేసుల జోలికి పోవద్దని సూచించారు కుటుంబ సభ్యులందరూ కలసి మెస్సి ఉండాలని కోరారు యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని మద్యపానము సేవించి వాహనాలు నడపరాదని కోరారు. ఆయన వెంట సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ సుబ్బారావు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రకృతి కుమార్ సూళ్లూరుపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ శ్రీరాములు యాదవ్ లోకదాలత్ సభ్యులు కే ధర్మ ప్రసాద్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.





## వినియోగదారులకు మెరుగైన సేవలు అందించండి : ఏపీ ఈఆర్ఈసి చైర్మన్

రామచంద్రపురం, మేజర్‌న్యూస్: వినియోగదారులకు మెరుగైన సేవలందించాలని ఏపీ పీఆర్సి చైర్మన్ తక్కువ రామసింగ్ అన్నారు శనివారం రాయల్ చెరువు 33/11 కెవి సబ్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా విద్యుత్ శాఖ అధికారులు కు సిబ్బందికి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఏ ఈ ఎస్ గిరిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సి సురేంద్ర నాయుడు, డి ఈ దేవా ఆశీర్వాదం, ఏడీఈ శంకరయ్య, సబ్ ఇంజనీర్ దినేష్, చంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాణిపాకం వరసిద్ధుని సేవలో హైకోర్టు మాజీ న్యాయమూర్తి

**ఐరాల మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వార ని కుటుంబ సమేతంగా హైకోర్టు మాజీ న్యాయమూర్తి భవాని ప్రసాద్ ఉదయం దర్శించుకున్నారు, స్వామి వారి సందర్శ నార్ధం విచ్చేసిన వారికి ఆలయ సాంప్రదాయ ప్రకారం రాజగోపురం వద్ద, వేదపండితులు, అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామి వారి సేవలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తరువాత ఆలయ అశ్వరచన మండపంలో వేదపండితులచే అశ్వరచన చేసిన తరువాత ఆలయ సూపర్ డెంట్ వాసు చేతులు మీదగా స్వామి వారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటాలు,శేష వస్త్రాలు,అందజేశారు. ఈ కార్యక్రమంలో , టెంపుల్ ఇన్ స్పెక్టర్ బాలాజీ నాయుడు కాణిపాకం ఎస్ ఐ ధరణి ధర, తదితరులు పాల్గొన్నారు.

### అక్కరపాక పంచాయతీలో రసాభాసగా

# సాగునీటి సంఘాల ఎన్నికలు

**- ఏకపక్ష రాజకీయం చేస్తున్నారని గ్రామ ప్రజల ఆవేదన..**

**దొరవారిసత్రం, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా దొరవారిసత్రం మండలంలోని అక్కరపాక, పోలిరెడ్డిపాలెం గ్రామాలలో సాగునీటి సంఘాల ఎన్నికలు ప్రశాంతంగా మొదలై రసాభాసగ ముగిసింది. గ్రామంలో ప్రాదేశిక నియోజకవర్గం పదాధికారి అభ్యర్థుల నుంచి నామినేషన్లను స్వీకరించారు ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు






అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు. అయితే రాజకీయ లబ్ధి కోసం ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికలలో ఒకరు తాతంశెట్టి మస్తాన్, మరొకరు సొట్ట సుధాకర్ నామినేషన్లు దరఖాస్తు చేశారు. కాగా కొందరు కేవలం రాజకీయ ఏకపక్షంగా గ్రామ ప్రజల మద్దతు లేని సొట్ట సుధాకర్ ను ఏకగ్రీవం చేశారు. దీంతో తాతంశెట్టి మస్తాన్‌కు మద్దతు తెలుపుతున్న గ్రామ ప్రజలు మాట్లాడుతూ రాజకీయ లబ్ధి కోసం ఏకపక్షంగా కుట్రపన్నరని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

# అధునాతన సాంకేతిక పరిశోధనా సంస్థల ఏర్పాటుతోనే అభివృద్ధి

**- ఏపీలో సైన్స్ అండ్ టెక్నాలజీ లేబొరొటీలను నెలకొల్పండి**
**- రాష్ట్ర పురోభివృద్ధికి సహకరించండి**
**- కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ**
**- ఏపీ సీఎం చంద్రబాబు ఆశయ సాధన దిశగా ముందుకు సాగుతున్న ఎంపీ**

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** అధునాతన సాంకేతిక పరిశోధనా సంస్థలకు సంబంధించి, ప్రయోగ శాలలను ఏర్పాటు చేయడం ద్వారానే యావత్ భారతదేశం ప్రగతి వైపు పయనిస్తుందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలియజేశారు. ఈ నేపథ్యంలో.. గ్రామీణ ప్రాంతాల న్నీ పురోభివృద్ధి చెందాలంటే.. ఆంధ్రప్రదేశ్లో సైన్స్ అండ్ టెక్నాలజీ లేబొరొటీలను నెలకొల్పాలని, రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని ఆయన కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీ పార్లమెంటు సమావేశాలకు హాజరైన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, అకడమిక్ ఇన్స్టిట్యూషన్లో ఏర్పాటు చేసిన అడ్వాన్స్ రీసెర్చ్ లేబొరొటీలను.,దేశంలో ఎన్ని ఏర్పాటు చేశారు? ఆంధ్రప్రదేశ్లో సైన్స్ అండ్ టెక్నాలజీ లేబొరొటీలను నెలకొల్పారా,వాటికి వెచ్చిస్తున్న నిధు లెంత? వీటి వివరాలను కోరుతూ కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాశారాయన. దీనికి కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ సానుకూలంగా స్పందించి,తనకు లేఖ ద్వారా సమాధానమిచ్చినట్లు శనివారం చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు మీడియాకు తెలిపారు. అధునాతన సాంకేతిక పరిశోధనా సంస్థలను స్థాపించి, ఏపీని అన్ని రకాల అభివృద్ధి చేయాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయానికి అనుగుణంగా పని చేస్తున్నామన్నారు. ఈ క్రమంలోనే తాను సైన్స్ అండ్ టెక్నాలజీ లేబొరొటీల వివరాలను కేంద్ర ప్రభుత్వాన్ని అడిగితెలుసుకున్నానని ఆయన చెప్పారు.ఇందుకు కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ తక్షణం స్పందించడం హర్షణీయమన్నారు. సత్తి అండ్ సైఫ్ పథకాలు సూచించిన మార్గదర్శకాలతోనే దేశంలో సైన్స్ అండ్ టెక్నాలజీ లేబొరొటీలను నెలకొల్పి నట్లు కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ తెలిపిందన్నారు. దేశవ్యాప్తంగా 19 అధునాతన సాంకేతిక పరిశోధనా సంస్థలకు సంబంధించి, ప్రయోగశాలలు పని చేస్తున్నట్లు కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ తన లేఖలో తెలియజేసినట్లు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు వెల్లడించారు. 34.09 లక్షల రూపాయల నిధులను పరిశోధనా సంస్థలకు సంబంధించిన ప్రయోగశాల లకు కర్చు చేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం వివరించినట్లు తెలిపారు.అయితే ఇప్పటి వరకు ఏపీలో అడ్వాన్స్ సైన్స్ అండ్ టెక్నాలజీ లేబొరొటీల ప్రయోగశాలలను ఏర్పాటు చేయలేదని యూనియన్ మినిస్టర్ చెప్పినట్లు తెలిపారాయన. వీటిని ఆంధ్రప్రదేశ్లో నెలకొల్పడం ద్వారా రాష్ట్రంలోని అన్ని రంగాలు పురోగతిని సాధిస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్లో కూడా అధునాతన సాంకేతిక పరిశోధనా సంస్థల ప్రయోగశాలను స్థాపించి, రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరినట్లు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలిపారు.





## ఆయకట్టు ఎన్నికల్లో తెలుగుదేశం వర్గీయులు గెలుపు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఆయకట్టు ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ సభ్యులు గెలుపొందడం జరిగింది. తొట్టంబేడు మండలం తంగెళ్లపాలెం. తిక్కలతూరులలో తెలుగుదేశం సభ్యులు గెలుపొందడం జరిగింది. శ్రీకాళహస్తి మండలం ఊరందూరు. నారాయణపురం. ఏర్పేడు మండలం ఏర్పేడు. శ్రీకాళహస్తి మండలం తదితర ప్రాంతాలలో తెలుగుదేశం పార్టీ వర్గీయులు గెలుపొందడం జరిగిందని తెలిపారు. ఏర్పేడు మండలం ఇసుక తాగేలి గ్రామంలో అధ్యక్షుడుగా ఎన్నికైన ముని రామిరెడ్డికి అధికారులతో కలిసి డిక్లరేషన్ ఫామ్ అందించిన రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మండల మహిళా అధ్యక్షురాలు హంస పార్టీ నాయకులు నాద ముని రెడ్డి. గురువారెడ్డి. కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఏర్పేడు మండలం బండారుపల్లి గ్రామంలో జరిగిన సాగు నీటిసంఘం ఎన్నికల్లో చైర్మన్ టి కృష్ణవేణిమ్మ. వైస్ చైర్మన్ గా టి లీలావతి. డైరెక్టర్లుగా ఎం మునస్వామి. యాదవ్ పి వెంకట్ రెడ్డి. ఎల్ హరినాథ్ ఆచారి. పి అంకిరెడ్డి ఎన్నికైన సందర్భంగా ఎన్నికలు అధికారులతో కలిసి వారికి డిక్లరేషన్ లను రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి అందించారు. ఎన్నికలు అధికారి ముని రాజా కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం. మాజీ సర్పంచ్ శివశంకర్ రెడ్డి. యాదవ్ పార్టీ నాయకులు శంకర్ రెడ్డి. ధనంజయ రెడ్డి. చిరంజీవులు భక్తి రెడ్డి. దామోదర్ రెడ్డి. వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.





## ప్రశాంతంగా నీటి సంఘాల ఎన్నికలు

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** మండలంలో జరిగిన నీటిపారుదల సంఘాల ఎన్నికలు శనివారం ప్రశాంతంగా జరిగాయి. టీకేం పురం గ్రామానికి చెందిన సెంజి వెంకటరెడ్డి చెరువు అధ్యక్షుడుగా కేశవరెడ్డి, మాంబేడు గ్రామానికి చెందిన కొత్తచెరువు అధ్యక్షుడిగా బోడి రెడ్డి ఈశ్వర్ రెడ్డి, బుచ్చిరెడ్డి కండ్రిగ చెరువు అధ్యక్షుడిగా కామసాని దామోదర్ రెడ్డి, తిరుమలయ్య పల్లి గ్రామానికి చెందిన దశబందు చెరువు అధ్యక్షుడిగా గోవర్ధన్ రెడ్డి ఏకగ్రీవంగా గంగాధర నెల్లూరు శాసనసభ్యులు డాక్టర్ వి ఎం థామస్ ఆదేశాల మేరకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికైన అధ్యక్షులను మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు సన్మానించి సత్కరించారు.



## చవటపల్లి దళితవాడ పడకేసిన పారిశుద్ధ్యం...

**- పట్టించుకోని పంచాయతీ అధికారులు**

**- ప్రబలతున్న వ్యాధులు**



**పూతలపట్టు మేజర్‌న్యూస్:** గ్రామపంచాయతీ అధికారులు పర్యవేక్షణ కరువై పట్టించుకోకపోవడం చేత పూతలపట్టు మండలం పి కొత్తకోట గ్రామపంచాయతీ చవటపల్లి దళిత వాడలో వర్షం నీరు, డ్రైనేజ్ నీరు నిల్వ ఉండడంతో పారిశుద్ధ్యం పడకేసింది. దీంతో విషజ్వరాలు అతిసారా వంటి అంటూ వ్యాధులు ప్రబలుతున్నాయని ఆ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు కారణంగా దోమ లు అధికమైనదని ప్రజలు వాపోతున్నారు. ప్రభుత్వ వైద్య అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా అంటు వ్యాధులు సోకి ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన వైద్యం అందక తిరుపతి, చిత్తూరు, వేలూరు వంటి ప్రాంతాల్లో ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించాల్సి వస్తున్నారు. వర్షాకాలంలో పంచాయతీ అధికారులు, ప్రభుత్వ వైద్య సిబ్బంది, పర్యవేక్షించి అంటు వ్యాధుల అరికట్టి గ్రామ ప్రజలని కాపాడాలని కోరుతున్నారు.

## ఏటవాకిలి చెరువు నీటిపారుదల సంఘం ఏకగ్రీవం



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని ఏటవాకిలిపంచాయతీ చెరువు నీటిపారుదల సంఘం ఎన్నికలు ఏకగ్రీవమైంది. శనివారం జరిగిన నీటిపారుదల శాఖ ఎన్నికల్లో ప్రెసిడెంట్ ఆవులపల్లి రెడ్డప్ప వైస్ ప్రెసిడెంట్ నడివీధి కృష్ణప్ప కమిటీ సభ్యులు ఆర్ సురేష్ డి అరుణ ఈ అప్పయ్య ఎస్.బషీర్లు ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి, వెలుగు ఏపిఎం కృష్ణప్ప ఎన్నికల నియమానక పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ మంజుశ్రీ సంబంధిత అధికారులు, అలాగే టిడిపి నాయకులు, మండల ప్రధాన కార్యదర్శి మోపురిమోహన్, ఆనంద్, శ్రీనివాసులు, సోమశేఖర్, నాగరాజు, చిన్నరాయప్ప తదితరులు పాల్గొన్నారు.

## విరిగిన విద్యుత్ స్తంభం.. పట్టించుకోని విద్యుత్ అధికారులు



**పూతలపట్టు మేజర్‌న్యూస్:** మండలంలోని పి కొత్తకోట గ్రామపంచాయతీ వడ్డేపల్లిలో ఒక సంవత్సరము పైగా విద్యుస్తంభం విరిగి ఉంది వడ్డీపల్లిలో నివసిస్తున్న గ్రామస్తులు అనేకసార్లు విద్యుత్ అధికారులకు చెప్పడం, అర్జీలు ఇచ్చారు. విద్యుత్ అధికారులు వేస్తాము, చేస్తాము అనే మాట చెబుతున్నారు అంతేగాని ఇంతవరకు ఏమాత్రం పట్టించుకోలేదు విద్యుత్ స్తంభం పక్కన ఉన్న ఇంటిలో నివసిస్తున్న గోపి,దేవి మరో ఇంటిలో సురేంద్ర, వరలక్ష్మి అనే దంపతులు నివసిస్తున్నారు విద్యుత్ స్తంభం ఎప్పుడు ఇంటిపై పడుతుందని భయభ్రాంతులకు గురవుతున్నారు పడుతుందని భయంతో కొయ్యలను అమర్చి పెట్టారు దీనిని స్పందించి విద్యుత్ స్తంభాన్ని మార్చాలని విద్యుత్ అధికారులను, ప్రభుత్వ అధికారులను కోరుతున్నారు.

## పురవీధుల్లో ఊరేగిన బంగారమ్మ



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మేజర్ పంచాయతీలో వెలసిన గ్రామ దేవత శ్రీ బంగారమ్మ గంగ జాతర సందర్భంగా శనివారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారు పురవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శన భాగ్య కల్పించారు. భక్తులు కర్పూర హారతులు ఇచ్చి అంబిల్లు పోసి మొక్కులు తీసుకున్నారు. ఆలయం గ్రామం చుట్టూ విద్యుత్తు దీపాలు ఏర్పాటు చేశారు. ఊరేగింపులో సీఐ హనుమంతప్ప, ఎస్సై రాజ్ కుమార్ గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు ప్రసాద్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి.. మరొకరికి గాయాలు



**పూతలపట్టు మేజర్‌న్యూస్:** మండలంలోని కిచ్చన్న గారి పల్లి సమీపంలో బ్రిడ్జిపై శుక్రవారం రాత్రి రోడ్డు ప్రమాదం జరిగింది. అందులో ఒకరి మృతి చెందగా మరొకరు గాయపడ్డాడు. మోహన్ రెడ్డి అతని స్నేహితుడు నాని ద్విచక్ర వాహనంపై తిరుపతి నుండి చిత్తూరుకు వెళుతుండగా బ్రిడ్జ్ పై గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో మోహన్ రెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు. గాయపడిన తన స్నేహితుడు నానిని చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సిఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కోటలో సాగునీటి సంఘం ఎన్నికల్లో టీడీపీ క్లీన్ స్వీప్

**కోట, మేజర్‌న్యూస్:** మండలంలో సాగునీటి ఎన్నికల్లో తెలుగుదేశం క్లీన్ స్వీప్ చేసింది. దాదాపుగా ప్రతి ఎన్నికలోనూ ఏకపక్ష విజయాలను సొంతం చేసుకొంది. కోట మండలంలో జరిగిన 20 ప్రాంతాల్లో జరిగిన ఎన్నికల్లో 20 సాగు నీటి సంఘాలను తెలుగుదేశం పార్టీ గెలిచింది. గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ కోట మండలంలో జరిగే సాగు నీటి సంఘాల ఎన్నికల గెలుపు బాధ్యతలను జలీల్ అహ్మద్ కు అప్పగించారు. దీంతో ఈ ఎన్నికలకు కోట మండల ఇంచార్జిగా ఆయన వ్యవహరించారు. రాష్ట్ర వ్యాప్తంగా సాగునీటి సంఘాల ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన నాటి నుండి ఆయా గ్రామాల పరిధిలోని తెలుగుదేశం సీనియర్ నాయకులు నల్లపరెడ్డి జగన్మోహన్ రెడ్డి, చిల్లకూరు దశరధరామిరెడ్డి, పలగాటి భాస్కర్ రెడ్డి సలహాలు, సూచనలు, దిశానిర్దేశంతో నాయకులు, రైతులను సమన్వయ పరుచుకుంటూ తెలుగుదేశం పార్టీ విజయానికై కసరత్తు చేపట్టారు. ఈ క్రమంలో శనివారం జరిగిన ఎన్నికల సరళిని పరిశీలించేందుకు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి ఎప్పటికప్పుడు పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. ఎన్నికలు పూర్తయ్యేవరకు ఈ పోలింగ్ నిర్వహణ తీరును సమీక్షించుకుంటూ పనిచేసారు. తెలుగుదేశం పార్టీ నాయకుల సమిష్టి కృషితో కోట మండలంలోని సమస్యాత్మక ప్రాంతాల్లో సైతం ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా తెలుగుదేశం పార్టీ మద్దత్తు దారులు ఎంతో సంయమనంతో ఎన్నికల్లో పాల్గొన్నారు. మొత్తం మీద కోట మండలంలోని అన్ని సాగునీటి సంఘాలను తెలుగుదేశం పార్టీ గెలుచుకోవడంతో వార్ వన్ సైడ్ అయ్యింది. సాయంత్రం మండలంలోని సాగునీటి సంఘాల్లో గెలుపొందిన అధ్యక్షులు, ఉపాధ్యక్షులు ఇతర ప్రాదేశిక నియోజకవర్గ నాయకులను నల్లపరెడ్డి జగన్మోహన్ రెడ్డి, దశరధరామిరెడ్డి, పలగాటి భాస్కర్ రెడ్డి, షేక్ జలీల్ అహ్మద్ లు కోట మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అభినందించారు. శాలువాలు వేసి పుష్పగుచ్ఛాలు అందించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జలీల్ అహ్మద్ మాట్లాడుతూ.. ఐదేళ్లపాటు అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం ఎన్నడూ ఈ దిశగా కనీసం సమీక్షించనూలేదన్నారు. రైతుల అభిప్రాయాలకు విలువ ఇచ్చి ఎన్నికల నిర్వహణకు అనువైన పరిస్థితులు సృష్టించలేదని విమర్శించారు. రైతు సమస్యలను గుర్తించి ముఖ్యమంత్రి చంద్రబాబు సాగునీటి వ్యవస్థకు పునరుజ్జీవం తీసుకురావాలని ఉద్దేశ్యంతో అధికారంలోకి వచ్చిన ఏడు నెలల్లోపే సాగునీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహించిందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వం అని ఋజువుచేసిందని పేర్కొన్నారు. తన మీద నమ్మకం ఉంచి సాగునీటి సంఘాల నిర్వహణ బాధ్యతను తనపై ఉంచిన ఎమ్మెల్యే సునీల్ కుమార్ కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నల్లపరెడ్డి జగన్మోహన్ రెడ్డి, దశరధరామిరెడ్డి, పలగాటి భాస్కర్ రెడ్డి లకు ధన్యవాదములు తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు కృషి చేసిన కోట తహసీల్దార్ జయజయరావు , కోట ఎస్ఐ పవన్ కుమార్, రెవిన్యూ, ఇరిగేషన్ అధికారులు, సిబ్బందికి ప్రతిఒక్కరికీ జలీల్ అహ్మద్ పేరు పేరున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## నీటి సంఘాల ఎన్నికల్లో అధికార పార్టీ రాజకీయ జోక్యం తగదు



**నగరి, మేజర్‌న్యూస్:** సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎ. రామానాయుడు డిమాండ్ నగరి సిపిఐ కార్యాలయం నందు ముఖ్యుల సమావేశం పట్టణ కార్యదర్శి వెలన్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎ.రామానాయుడు, సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగ రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామానాయుడు మాట్లాడుతూ రైతుల నీటి సంఘాల ఎన్నికలు నిర్వహించడం అభినందనీయమన్నారు. దానిని సిపిఐ స్వగతిస్తునది. కానీ రాష్ట్ర వ్యాప్తంగా అధికారపార్టీ ఏకగ్రీవంగా చేసుకోవడానికి జోక్యం చేసుకుని వారి అనుకూల వర్గాన్ని ఎన్నుకోవడని సిపిఐ వ్యతిరేకిస్తుంది. ఏకగ్రీవంగా ఎన్నుకోవడాని మేము వ్యతిరేకం కాదు. స్వచ్ఛందంగా రైతులు రైతు సంఘంగా వారు ఎన్నుకుంటారు. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలతో జనజీవనం అస్తవ్యస్తమైంది. రైతులు వేసిన వేరుశెనగ వరి పంటలు నష్టపోయారు.పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని స్థానిక ఎంఎల్ఏ లు.ప్రజాపతి నిధులు రైతులను పరమశించలేదు. నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. పడమట మండలాల్లో ఏనుగులు రైతులు పంటలను ధ్వంసం చేస్తున్నప్పటికీ ఏనుగులను అరికట్టడానికి రైతులకు నష్టపరిహారం చెల్లించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉన్నది. కావున నీటి సంఘాలు ఎన్నికలు ఏకగ్రీవం చేసుకోవడంలో చూపించేటువంటి చొరవ ప్రజాప్రతినిధులు నష్టపోయిన రైతులను ఆదుకునే దానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్యా సిపిఐ పార్టీ పట్టణ నాయకులు వేలన్ భాషా ఏఐటియుసి నాయకులు మురళి రాజేంద్ర శేఖర్ రాజేష్ పాల్గొన్నారు.

## దత్తాత్రేయునికి ప్రత్యేక పూజలు



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణ పరిధిలోని 50 రాళ్ల మారవ వద్ద వెలిసి ఉండు శ్రీ దత్తాత్రేయ ఆలయంలో దత్తాత్రేయ స్వామి జయంతి సందర్భంగా ఉదయం గణపతి పూజ,కలశం పూజ, నవగ్రహ పూజ, అభిషేకాలు, హెూమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యల పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులయ్యారు. భక్తులకు ఆలయ అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.



## సాగునీటి సంఘం చైర్మన్లు సన్మానించిన టిడిపి నాయకులు

**- ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ థామస్‌కి కృతజ్ఞతలు తెలిపిన నీటి సంఘం చైర్మన్లు**

**ఎస్ఆర్‌పురం, మేజర్‌న్యూస్:** మండలంలో ఆరు సాగునీటి చైర్మన్ ల ఎన్నికల్లో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ సూచనల మేరకు ఆరు నీటి సంఘ చైర్మన్లు ఏకగ్రీవంగా విజయం సాధించారని మండల పార్టీ అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు గుండయ్య తెలిపారు. అందులో 1. ములురు చెరువు నీటి సంఘం చైర్మన్‌గా ఉమాపతి, 2.. రాజ పెరుమాలక్క నీటి సంఘ చైర్మన్‌గా మునెమ్మ, 3. ఎన్ఆర్‌పురం చెరువు నీటి సంఘ చైర్మన్‌గా రవి, 4. పుల్లూరు చెరువు నీటి సంఘం చైర్మన్‌గా రమేష్, 5. ఆరిమాకుల కోన చెరువు నీటి సంఘ చైర్మన్‌గా మహేంద్ర నాయుడుఏ బుల్లెట్ బాబు..6.. దేవళం చెరువు నీటి సంఘం చైర్మన్‌గా రామిరెడ్డి ఎన్నికయ్యారు. వీరిని మండల అధ్యక్షుడు జయశంకర్ నాయుడు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు గుండయ్య, రాజశేఖర్ నాయుడు వీరిని ఘనంగా సన్మానించి సత్కరించారు. అనంతరం ఆరుగురు నీటి సంఘ చైర్మన్లు మాట్లాడుతూ మాకు ఈ పదవికి రావడానికి కృషి చేసిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ థామస్‌కు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని తెలియజేశారు.

## వన వేణుగోపాలస్వామికి పాలాభిషేకం



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని దేవర గుడిపల్లి–ఆడారెడ్డిపల్లి గ్రామ సమీపంలో వెలసి ఉన్న వన వేణుగోపాల స్వామికి శనివారం పాలాభిషేకం అత్యంత వైభవంగా జరిగింది. వన వేణుగోపాల స్వామిని ప్రత్యేకంగా అలంకరించిపూజలు చేశారు. భక్తులు అభిషేక పూజలు చేసి స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తులు అక్కడే వెలసి ఉన్న శ్రీ ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. కార్యనిర్వహకులు శివకుమార్ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం జరిగింది.

## లైఫ్ టైమ్ అచీవ్మెంట్ అవార్డు అందుకున్న ఈమాస్ ప్రిన్సిపాల్ కేత్లీన్ జాకబ్

**- సిఐఎస్సీఇలో ఏపీ టాప్ -5 స్కూల్స్‌లో పలమనేరు ఈమాస్**



**పలమనేరు, మేజర్‌న్యూస్:** జిల్లాలోని మారుమూల పడమటి ప్రాంతమైన పలమనేరులో నాలుగున్నర దశాబ్దాల క్రితం ఈమాస్ పాఠశాల స్థాపించి విద్యార్థుల సమగ్ర విద్యాభివృద్ధిని అందించడానికి అహర్నిశలు కృషిచేసిన పాఠశాల ప్రిన్సిపాల్ కేత్లీన్ జాకబ్ కి ఇటీ–టెక్ సంస్థ లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డుతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని టాప్ 5 సిఐ. ఎస్‌సిఈ.పాఠశాలల్లో మా పాఠశాల మూడవ–ఉత్తమ పాఠశాలగా అవార్డు పొందిందిలో పాఠశాల మూడో స్థానం నిలవడం గర్వకారణమని కేత్లీన్ జాకెబ్ దూరదృష్టి నాయకత్వ పటిమ నిబద్ధతను పాఠశాల అధ్యాపక బృందంతల్లిదండ్రులు విద్యార్థులు అభినందించారు.

## సాగునీటి సంఘం ఎన్నికలు ఏకగ్రీవం



**చౌడేపల్లి మేజర్‌న్యూస్:** మండలంలోని తొమ్మిది సాగునీటి చెరువుల చైర్మన్లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సాగునీటి చెరువుల చైర్మన్లు లద్దిగం చెరువు చైర్మన్‌గా యం.రాజారెడ్డి, వైస్ చైర్మన్‌గా మౌనిక, కొండయ్య గారిపల్లి చెరువు చైర్మన్‌గా యస్.నరసింహారాజు, వైస్ చైర్మన్‌గా ధరణి, పుదిపట్ల చెరువు చైర్మన్ ఈ.భాస్కర్ రెడ్డి,వైస్ చైర్మన్‌గా వై. వెంకటరెడ్డి, కాటిపేరు చెరువు చైర్మన్‌గా యస్.కిరణ్ కుమార్,వైస్ చైర్మన్‌గా వెంకట్రమణ,దుర్గసముద్రం బుటకపల్లి చెరువు చైర్మన్‌గా సయ్యద్ ఖాన్,వైస్ చైర్మన్‌గా మహామ్మద్ గౌస్, చారాల చెరువు చైర్మన్‌గా ఆర్.శాంతమ్మ,వైస్ చైర్మన్‌గా కె.అంజిరెడ్డి, కొండామర్రి చెరువు చైర్మన్‌గా కె.శ్రీనివాసులు, వైస్ చైర్మన్ గా జయన్న , శెట్టిపేట చెరువు చైర్మన్‌గా యం.వీరభద్రయ్య , వైస్ చైర్మన్‌గా యం.రామిరెడ్డి, చౌడేపల్లి చెరువు చైర్మన్‌గా యస్.ప్రకాష్ రెడ్డి,వైస్ చైర్మన్‌గా సి.మునిరత్నంలు ఎన్నికైయ్యారు. ఎన్నికైన చైర్మన్లు, వైస్ చైర్మన్లు అందరూ కలిసి తెలుగుదేశం పార్టి మండలాధ్యక్షులు గువ్వల రమేష్ రెడ్డిని మర్యాదపూర్యకంగా కలిశారు.

## నేడు ఉచిత వైద్యశిబిరం




**చౌడేపల్లి మేజర్‌న్యూస్:** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో హెచ్.సి.సి.బి,వై 4 డి ఫౌండేషన్ సహకార సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అన్నిరకాల వ్యాదులు కంటి పరీక్షలు నిర్వహిస్తారు. వ్యాధిని బట్టి అవసరమైన వారికి మందులు ఉచితంగా ఇస్తారు. వైద్యశిబిరానికి డాక్టర్ వైష్ణవి, డాక్టర్ సౌమ్య హాజరౌతారు. ఈ కార్యక్రమాన్ని రిడో స్వచ్ఛంద సేవా సంస్థ వారు నిర్వహిస్తున్నారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రిడో సంస్థ నిర్వాహకులు రమణ తెలియజేశారు. ఈ సందర్భంగా కరపత్రం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు రెడ్డెప్ప, డాక్టర్ చంద్ర, శ్రీరాములు(రాము) శెట్టిపేట సురేష్, వెంకట్రమణ, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసిలో కొనసాగుతున్న ఆందోళన




**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** ఏ.పీ.ఎస్. ఆర్టీసీ గూడూరు డిపోలో కండక్టర్, డ్రైవర్లు, అక్రమ సస్పెన్షన్ లను రద్దు చేయాలని గత ఏడు రోజులుగా సాగుతున్న నిరసనలుకొనసాగుతున్నాయి. శనివారం ఉదయం డిపో ఎదుట "రిలే నిరాహారదీక్షలు" ఎస్.డబ్ల్యూ.ఎఫ్ సభ్యులు (సి.ఐ.టి.యు) అనుబంధం ఆధ్వర్యంలో చేశారు. దీక్షల్లో ఎస్‌డబ్ల్యూఎఫ్ సీనియర్ నాయకులు ఎం శేషయ్య, జివి రమణయ్య, డిపో కార్యదర్శి డి శ్రీధర్, తదితరులు రిలే దీక్షలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌డబ్ల్యూఎఫ్ సభ్యులు, సిఐటియు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొనడం జరిగింది.

## రైలు కింద పడి మహిళ మృతి

**గూడూరు, మేజర్‌న్యూస్ :** గూడూరు రైల్వేస్టేషన్‌లో ప్రమాదవశాత్తు రైలు కిందపడి సబితా ఆచార్య (50) మృతి చెందినట్లు రైల్వే పోలీసులు తెలిపారు. శనివార సాయంత్రం ఒరిస్సా నుంచి చెన్నై వెళుతున్న రైలు నుంచి మంచి నీటి కోసం దిగి తిరిగి ఎక్కే సమయంలో ప్రమాదవశాత్తు రైలు కింద పడిపోయినట్లు తెలిపారు. మృత దేహాన్ని పంచనామ నిమిత్తం గూడూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.



## ఓజిలిలో ప్రశాంతంగా సాగునీటి ఎన్నికలు

**ఓజిలి, మేజర్ న్యూస్:** ఓజిలి, రాజుపాలెం గ్రామాల్లో సాగునీటి ఎన్నికలు అధికారులు ప్రశాంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెదేపా నాయకులు ఎద్దుల ధనంజయ రెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కంకణాల సత్య వర ప్రసాద్ నాయుడు, తిరుపతి పార్లమెంట్ బీసీ సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం సహకారంతో సాగునీటి సంఘం ఎన్నికలను అధికారులు సమక్షంలో ప్రశాంతంగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా సీఎం నారా చంద్రబాబునాయుడు కి ,ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ , మాజీ ఎంపీ డాక్టర్ నెలవల సుబ్రహ్మణ్యం, కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.సాగునీటి సంఘం అధ్యక్షులుగా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన ఓజిలి సాగునీటి సంఘం అధ్యక్షురాలు. షేక్ .ఆయేషా, ఉపాధ్యక్షుడు ముమ్మడి శ్రీనివాసులు యాదవ్, రాజు పాలెం సాగునీటి సంఘం అధ్యక్షులు శ్రీపతి ఏడుకొండలు, ఉపాధ్యక్షులు అందనమాల మల్లికార్జున్, సాగినీటి సంఘం సభ్యులు పి సురేందర్ రెడ్డి, నన్నూరు వెంకటేశ్వరరావు, డి వెంకటసుబ్బయ్య, కాటూరు శీనయ్య, అల్లిపూడి రాగయ్య, అల్లంపర్తి వెంకటకృష్ణారెడ్డి తదితరులను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. రైతులకు అండగా నిలవాలని కోరారు. ఈ



కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు ఎద్దల ధనుంజయ రెడ్డి , కంకణాల సత్య వరప్రసాద్ నాయుడు, తిరుపతి పార్లమెంట్ బీసీ సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్, తిరుపతి పార్లమెంట్ ముస్లిం మైనార్టీ ఉపాధ్యక్షులు షేక్ ఖలీల్ భాషా, టీడీపీ సీనియర్ నాయకులు వల్లూరు మురళీధర్, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మల్లికార్జున్ రెడ్డి, మంగళ పూరి ఫ్రాంక్లిన్ ,సురేష్ రెడ్డి, జయ చంద్రారెడ్డి, అట్లా మల్లికార్జున యాదవ్,ఓజిలి వెంకటయ్య, ఓజిలి భాస్కర్, పండ్లూరు తిరుపాలయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సాగునీటి అధ్యక్షులు ఉపాధ్యక్షులు సభ్యులు సీఎం చంద్రబాబు నాయుడుకి, ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయ్ శ్రీ కి, మాజీ ఎంపీ డాక్టర్ నెలవల సుబ్రహ్మణ్యం కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రైతులందరికీ అందుబాటులో ఉండి సాగునీటి చెరువును అభివృద్ధి చేసేందుకు తమ వంతు కృషి చేస్తామని తెలియజేశారు.

## ప్రశాంతంగా ముగిసిన సాగునీటి సంఘాల ఎన్నికలు

**- ఎన్నికలను బహిష్కరించిన వైయస్సార్సీపీ**

**పెళ్ళకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని 19 సాగునీటి సంఘాల ఎన్నికలకు అధికారులు శనివారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ప్రశాంతంగా నిర్వహించారు. ఈ ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీ వైయస్సార్సీపీ వైసీపీ అధినేత మాజీ సీయం జగన్ మెహన్ రెడ్డి ఆదేశాలు మేరకు ఎన్నికలను బహిష్కరించడం చర్చినియాంశంగా మారింది. మండలంలో మొత్తం 19 నీటి సంఘాల ఉండగా ఇందులో కూటమిలో భాగంగా 17 నీటి సంఘాలు అధ్యక్షు లు, ఉపాధ్యక్షులను స్థానాలను టీడీపీ ఏకగ్రీవంగా కైవసం చేసుకోగా, పెన్నేపల్లి, పాలచురు 2 నీటి సంఘాల అధ్యక్షుల, ఉపాధ్యక్షుల స్థానాలను ఏకగ్రీవంగా బీజేపీ కైవసం చేసుకుంది. 19 నీటి సంఘాలలో 4



చెరువులకు స్వర్ణముఖి అనికట్టు అధ్యక్షుల, ఉపాధ్యక్షులు ఎన్నికలు జరిగాయి. స్వర్ణముఖి ఆనికట్టు నెలబల్లి చెరువుకు అధ్యక్షులుగా దామెర ప్రసాద్ నాయుడు, స్వర్ణముఖి ఆనికట్టు పునబాక చెరువుకు వేలూరు హరి నాయుడు,స్వర్ణముఖి అనికట్టు పెళ్లకూరు చెరువుకు పాపాడి రాజగోపాల్ రెడ్డి ని రైతులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఎన్నికల అధికారులు అధ్యక్షులు, ఉపాధ్యక్షులకు డిక్లరేషన్ ఫార్మ్ ఇచ్చి అభినందనలు తెలిపారు. మండలంలోని 19 సాగునీటి సంఘాలకు ఎన్నికలు జరిగాయి.స్థానిక ఎస్సై కె.శ్రీకాంత్ ఎన్నికల కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు నిర్వహించారు.ఎక్కడ అవాంచనీయమైన ఘటనలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.

**ఎన్నికైన వారికి పలువురు అభినందనలు...**

నూతనంగా స్వర్ణముఖి ఆనికట్టు సిస్టం పెళ్లకూరు మండలానికి నలుగురు అధ్యక్షులను,నలుగురు ఉపాధ్యక్షులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ మేరకు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య వారిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పేరం రమేష్ నాయుడు, మల్లి రెడ్డి,సిద్ధలయ్య నాయుడు,మురళి నాయుడు,తాళ్ల యుగంధర్ గౌడ్,వేలూరు రమణయ్య,పాలచురు గిరి యాదవ్,మునీంద్ర,బాలాజీ, నాగార్జున తదితరులు ఉన్నారు.



## సాగునీటి సంఘం అధ్యక్షులుగా బేటప్ప నాయుడు

**గుడిపల్లి, మేజర్ న్యూస్:** రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశానుసారం సాగునీటి సంఘాల ఎన్నికలు నిర్వహిస్తున్న తరుణంలో గుడిపల్లి మండలంలో మండల అధ్యక్షులు బాబు నాయుడు ఆధ్వర్యంలో సాగునీటి సంఘాల ఎన్నికలు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. సాగునీటి సంఘాల అధ్యక్షులుగా బేటప్ప నాయుడు, ఉపాధ్యక్షులుగా జి. ప్రభ నాయుడు ఎన్నికైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా తమ నాయకుడు నారా చంద్రబాబు నాయుడు గతంలో పార్టీ కోసం కష్టపడిన వారందరిని గుర్తించి పార్టీ తరపున వారికి ఏదో రకమైన పదవి లభించాలని ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలతో ప్రతి ఒక్కరికి తాను ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం జరుగుతుందని మండల అధ్యక్షులు బాబు నాయుడు తెలిపారు. అధ్యక్షులుగా ఎన్నికైన బేటప్ప నాయుడు తనకు లభించిన ఈ గౌరవాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ సాగునీటి కష్టాలను తీరుస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భవాని చంద్రశేఖర్, మాజీ ఎంపీపీ మునిరాజు, మాజీ మండల అధ్యక్షులు హేమంబర్ గౌడు, గోపాల్, వాసు, సుబ్బు, తెలుగ్నుదేశంం పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

## నీటి వినియోగదారుల సంఘం ఎన్నికల్లో అధ్యక్షులుగా చంద్రబాబు ఏకగ్రీవ ఎన్నిక





**పలమనేరు, మేజర్‌న్యూస్:** రూరల్ మండలంలోని కరిడిమడుగు పంచాయితీ పరిధిలో ఉన్న చెల్లెమ్మ చెరువు ఆయకట్ట రైతులు ఎన్నికలు ఏకగ్రీవంగా ముగిసాయి. అధ్యక్షులుగా చంద్రబాబు, ఉపాధ్యక్షులుగా రామకృష్ణ, డైరెక్టర్లుగా పాండు, అనిత, మునిరత్నం రైతులు ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఇందుకు ఎన్నికల అధికారిగా టీఎస్ అనిల్ వ్యవహరించారు. ఈ సందర్భంగా రైతు జగదీష్ నాయుడు మాట్లాడుతూ... చెల్లెమ్ చెరువు కట్ట కింద ఉన్న రైతులు 151 మంది ఆ చెరువుకు సంబంధించిన రైతులకు ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో మొత్తం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. చెరువు ఆయకట్ట అభివృద్ధి చేయడమే గాక ఆ కట్ట కింద ఉన్న రైతులు కూడా అభివృద్ధి చెందాలన్నదే రైతుల ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆయకట్టు చెరువు అధ్యక్షులుగా చంద్రబాబు, ఉపాధ్యక్షులుగా రామకృష్ణ, డైరెక్టర్లను పలువురు టిడిపి రైతు విభాగానికి చెందిన నాయకులు అభినందనలు తెలిపారు. అనంతరం శాలువాకప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## హరినాథ్‌రెడ్డికి ఘన నివాళులు



**పెళ్లకూరు మేజర్ న్యూస్ :** మండలంలోని నందిమాల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ నల్లాడి హరినాద్ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు.ఈ మేరకు ఉమ్మడి నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు మాజీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి నందిమాల గ్రామానికి చేరుకొని హరినాద్ రెడ్డి మృత దేహానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళ్లు అర్పించారు.అనంతరం శోకసంద్రంలో కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సానుభూతి తెలియచేసారు.

# రూ. 7.10 కోట్లతో

## యాదమరి మండలంలో రోడ్డు పనులకు శంకుస్థాపన

**- జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ , పూతలపట్టు ఎమ్మెల్యే కె. మురళిమోహన్**

**- రహదారుల మరమ్మతులకు, నూతన రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం అధిక ప్రాధమికతతో యుద్ధ ప్రతిపాదికన పనులు**



**యాదమరి, మేజర్‌న్యూస్:** రూ. 7కోట్ల 10లక్షలతో మండలంలో రోడ్డు పనులకు శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించడం తద్వారా ఈ ప్రాంత ప్రజలకు ఎంతో ప్రయోజకరమని జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ తెలిపారు. శనివారం యాదమరి మండలం నందు గల కాశిరాళ్ళలో జిల్లా కలెక్టర్, పూతలపట్టు ఎమ్మెల్యే కె. మురళిమోహన్ తో కలిసి ఎంజిఎన్ఆర్ ఈజిఎస్ నిధులతో ఆర్అండ్‌బి నూతన రోడ్డు నిర్మాణానికి (చిత్తూరు-గుడియాత్తం రోడ్డు నందు యాదమరి-పరదరామి రీచ్ తారు రోడ్డు నిర్మాణం) శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రోడ్ల నిర్మాణంలో భాగంగా మరమ్మతులకు గురైన రోడ్లను వేగంగా మరమ్మతులు చేయించాలని, ప్రజాసంచారం ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో నూతనంగా రోడ్లు నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. యాదమరి మండలంలో రోడ్డు పనులకు శంకుస్థాపన చేశామని, ఈ రోడ్డు తమిళ నాడు సరిహద్దు నుంచి యాదమరి పోలీసు స్టేషన్ వరకు 8 కి.మీ నిర్మిస్తున్నామని, ఇందులో 4 కి.మీ రోడ్డును కొత్తగా వేయడం జరుగుతుందని, మిగిలిన రోడ్డుకు మర మ్మతులు చేయడం జరుగుతుందన్నారు. ఈ రోడ్డు నిర్మా ణానికి సుమారుగా రూ. 7 కోట్ల 10 లక్షలు వరకు ఖర్చు అవుతుందని, 12 హ్యాబిటేషన్స్, 2 గ్రామ పంచాయ తీలకు ప్రయోజనం జరుగుతుందని తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి వారి సహకారంతో, జిల్లా కలెక్టర్ వారి చొరవతో పూతల పట్టు నియోజకవర్గం, యాదమరి మండలం నందు చాలా సంవత్సరాలుగా మరమ్మతులకు నోచుకోని రోడ్డు కు నిర్మాణం, మరమ్మతు పనులకు శంకుస్థాపన చేశామ న్నారు. మరో 2 నెలలలోపే ఈ రోడ్డును పూర్తి చేస్తారని, పూర్తిగా దెబ్బతిన్న చోట రోడ్డును కొత్తగా నిర్మిస్తారని, పాక్షికంగా దెబ్బతిన్న చోట మరమ్మతులు చేస్తారన్నారు. ఇది మంచి ప్రభుత్వమని, ఇచ్చిన మాట తప్పక నిల బెట్టుకుంటుందని, ఈ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన ఇందుకు నిదర్శనమన్నారు. మండలంలో అవసరమైన చోట్ల రోడ్ల నిర్మాణం పనులు చేపడతామని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, ఆర్అండ్‌బి ఈఈ శ్రీనివాసులు, పిఆర్ఈఈ చంద్రశేఖర్ రెడ్డి, మండల అధ్యక్షుడు మురార్జీ యాదవ్, ప్రధాన కార్యదర్శి వెంకటేష్ రబి , జిల్లా కార్యదర్శి చిట్టిబాబు నాయుడు, చిత్తూరు జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి వల్లేరు అమర్నాథ్ నాయుడు, బీసీ సెల్ అధ్యక్షుడు గోపి, ఎస్సీ సెల్ అధ్యక్షులు శివాజీ, మైనారిటీ అధ్యక్షుడు మునీర్ బాషా, తెలుగు యువత మండల అధ్యక్షుడు గుణశేఖర్, బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు ధరణి ప్రకాష్, బాషా, పట్టాభి, బజలింగం, మురుగేష్, పలువురు నాయకులు అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.





## చిత్తూరు సాగునీటి సంఘం ఎన్నిక

**- అధ్యక్షులుగా సుగుణమ్మ, ఉపాధ్యక్షులుగా రవి**



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు మండలంలో సాగు నీటి సంఘ ఎన్నికలలో భాగంగా ఆరతల చెరువు సాగునీటి సంఘం అధ్యక్షులుగా సుగుణమ్మ, ఉపాధ్యక్షులుగా వై.రవి, కుర్చివే డు సాగునీటి సంఘం అధ్యక్షుడిగా యోగానంద నాయుడు, ఉపాధ్యక్షులుగా ఆనంద్, దిగువ మాసపల్లి సాగునీటి సంఘం అధ్యక్షులుగా శ్రీరాములు నాయు డు, ఉపాధ్యక్షులుగా నందీశ్వర నాయుడులు ఎన్నికయ్యారు. అలాగే బ్రాహ్మణ చెరువు అధ్యక్షు లుగా గుణ శేఖర్, ఉపాధ్యక్షు లుగా రాజశేఖర్ ఎన్నికయ్యారు.

# శ్రీకాళహస్తిలో అక్రమ కట్టడాలు కూల్చివేత

**- గత వైసిపి ప్రభుత్వంలో నిబంధనలకు విరుద్ధంగా కబ్జాలు. అక్రమ కట్టడాలు**

**- శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం లో ఐదేళ్ల పరిపాలనలో అనేక అక్రమాలు జరిగాయని. వాటిని విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని ఎమ్మె ల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రేణిగుంట మండలం. ఏర్పేడు మండలం. తొట్టంబేడు మండలం. శ్రీకాళహస్తి రూరల్ మండలం. శ్రీకాళహస్తి పట్టణం లలో అనేక కబ్జాలు. అక్రమ నిర్మాణాలు జరిగాయని తెలిపారు. కబ్జాలు మొత్తం మండలాలు. గ్రామాల వారిగా సేకరించామని తెలిపారు. వైయస్సార్ పార్టీ అధికారంలో పిఏలు. అనుచరులు చేసిన దౌర్జన్యాలు మా దగ్గర పక్క ప్రూఫ్ లు ఉన్నాయి అని తెలిపారు. దగాపడ్డ ప్రజలంతా అర్జీలు రూపంలో మాకు ఫిర్యాదులు ఇచ్చారని తెలిపారు. అక్రమాలకు పాల్పడిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని. మాజీ ఎమ్మెల్యే పిఏగా పని చేసిన ఒక ఉపాధ్యాయుడు చేసిన ఘన కార్యాలు మొత్తం బయట పెడతామని తెలిపారు. శ్రీకాళహస్తి పట్టణం రాజీవ్ నగర్ ప్రాంతంలో విచ్చలవిడిగా పేద ప్రజలకు సంబంధించిన బేస్ మట్టలను కూల్చివేసి దర్జాగా విక్రయించారని. ప్రభుత్వ అవసరాలకు ఉపయోగించాల్సిన భూములును ఆక్రమించి లక్షలు రూపాయలకు విక్రయించారు అని తెలిపారు. తొందరలో మండలాలు వారీగా కబ్జాలు చేసిన వారి పేర్లు శ్వేత పత్రం విడుదల చేస్తామని తెలిపారు.

# శ్రీవారి సేవలో పలువురు సినీ ప్రముఖులు

**తిరుమల, మేజర్ న్యూస్:** తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారిని పలువురు సినీ ప్రముఖులు దర్శించుకున్నారు. శనివారం ఉదయం విఐపి విరామ సమయంలో ప్రముఖ సినీ కథానాయకి లావణ్య త్రిపాఠి, ప్రముఖ సినీ కొరియోగ్రాఫర్ బాబా భాస్కర్, ప్రముఖ సినీ కథానాయకుడు నవీన్ చంద్రాలు వేర్వేరుగా స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండలం వేదపండితులు సినీ ప్రముఖులకు వేదశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు. నటీనటులను చూసిన భక్తులు వారితో సెల్ఫీలు దిగేందుకు ఆసక్తి చూపారు. ఆలయం వెలుపల నవీన్ చంద్ర మీడియాతో మాట్లాడుతూ రామ్ చరణ్‌తో తాను నటించిన గేమ్ చేంజర్ సినిమా జనవరి 10వ తేది విడుదల కానుందని సినిమా ఘనవిజయం సాధించాలని కోరుకున్నట్లు తెలిపారు. ఇక తాను నటించిన అనేక సినిమాలు త్వరలోనే కానునట్లు చెప్పారు. సినిమా షూటింగ్స్ కారణంగా రెండేళ్ల పాటు శ్రీవారి దర్శనార్థం రాలేక పోయాయని విరామం దొరకడంతో శ్రీవారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. స్వామి వారి దయ ఉంటేనే విజయాలు సాధ్యమని అన్నారు.





# విద్యుత్ సేవల్లో జాప్యం వద్దు..-అంతరాయాలు లేని విద్యుత్ సరఫరానే ధ్యేయం

## -ఏపీఈఆర్సీ చైర్మన్ ఠాకూర్ రామ్ సింగ్

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్ :** విద్యుత్ వినియోగదా రులకు సకాలంలో విద్యుత్ సేవలను అందించాలని రాష్ట్ర విద్యుత్ నియంత్రణా మండలి (ఎపిఇఆర్సి) చైర్మన్ ఠాకూర్ రామ్ సింగ్ సూచించారు.స్థానిక తిరుపతి సర్కిల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో శనివారం తిరుపతి, చిత్తూరు జిల్లాల విద్యుత్ శాఖాధికారులతో ఏపీఇఆర్సి చైర్మన్ ఠాకూర్ రామ్ సింగ్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు మెరుగైన సేవలను అందిస్తూ వారి మన్ననలను పొందాలని సూచించారు.అదేవిధంగా అంతరాయాలు లేని విద్యుత్ సరఫరాననే ధ్యేయంగా అధికారులు, సిబ్బంది విధులు నిర్వహించాలన్నారు.సంస్థ పరిధిలో సబ్ స్టేషన్ ల నిర్మాణానికి అవసరమైన స్థల సేకరణను సకాలంలో పూర్తి చేసి,కొత్త సబ్ స్టేషన్ల నిర్మాణాలు చేపట్టాలని కోరారు. వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు అవసరమైన మౌళిక సదుపాయాల ఏర్పాటుకు ప్రాధాన్యత నివ్వాలన్నారు.విద్యుత్ బకాయిల వసూళ్లపై దృష్టి సారించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో అధికారులు,సిబ్బంది జవాబుదారీతనంతో పని చేయాలని సూచించారు.విద్యుత్ ప్రమాదాలను నివారించేందుకు వీలుగా వినియోగదారులకు అవగాహనా కార్యక్రమాలు ఏర్పాటు చేసి,తద్వారా వినియోగదారుల్లో చైతన్యం తీసుకురావాలని కోరారు. అంతకుముందు ఆయన పచ్చికాపల్లం సమీపంలోని ఏపీ ట్రాన్స్కో ఈ హెచ్ టి సబ్ స్టేషన్ నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లాలో జరుగుతున్న సబ్ స్టేషన్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చీఫ్ జనరల్ మేనేజర్లు డిఎస్ వరకుమార్,పీహెచ్ జానకిరామ్,ఎపిఇఆర్సి ఓఎస్డీ మునిశంకరయ్య,సూపరింటెండింగ్ ఇంజనీర్లు సురేంద్ర నాయుడు (తిరుపతి),ఇస్మాయిల్ (చిత్తూరు), సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ శ్రీనివాసులు,ఇతర అధికారులు, ఏపీట్రాన్స్కో అధికారులు పాల్గొన్నారు.




జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232

ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

ఎన్.లక్ష్మినారాయణ రీజనల్ మేనేజర్, ఫోన్ నెం... 63011 07116, కె. సురేష్ బాబు బ్రాంచ్ మేనేజర్, ఫోన్ నెం... 93463 18232

## కొండూరు చెరువు సాగునీటి సంఘం అధ్యక్షులుగా తొప్పాని పోతయ్య



**తడ, మేజర్ న్యూస్:** తడ మండలంలో సాగునీటి సంఘాల ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి మండల పరిధిలో 18 గ్రామాలు ఉండగా 16 గ్రామాలకు సాగునీటి సంఘం ఎన్నికలు నిర్వహించారు. రెండు గ్రామాలకు మాత్రం చెరువులు లేనందువల్ల సాగునీటి సంఘం నోటిఫికేషన్ విడుదల కాలేదు 16 సాగునీటి సంఘాలకు ఏకగ్రీవంగా అధ్యక్షులను ఉపాధ్యక్షులను ఎన్నుకోవడం జరిగింది ఎన్నిక కాబడిన అధ్యక్షులకు ఉపాధ్యక్షులకు డైరెక్టర్లకు ఇరిగేషన్ అధికారులచే సాగునీటి సంఘం ప్రతినిధులుగా సర్టిఫికెట్ అందజేశారు సూళ్లూరుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, ఆశీస్సులతో తడ మండలం కొండూరు శ్యామ్‌రెడ్డి ఆధ్వర్యంలో మండలంలో ఏకగ్రీవాల పర్వం కొనసాగింది, కొండూరు సాగునీటి సంఘం అధ్యక్షులుగా తొప్పాని పోతయ్య , ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఉపాధ్యక్షులుగా వేమన బోయిన సుబ్రహ్మణ్యంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు సాగునీటి సంఘం ఎన్నికలకు ఇరిగేషన్ ఏఈ కస్తూరి మండల పరిధిలోని అన్నీ సాగునీటి సంఘాల ఎన్నికలకు ఏర్పాట్లు చేశారు గ్రామ రెవెన్యూ అధికారి చలపతి పర్యవేక్షణలో ఎన్నికలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెంకటయ్య, సాగునీటి సంఘం డైరెక్టర్లు అధికారులు పాల్గొన్నారు.

## మండలంలో సాగునీటి సంఘాల ఎన్నికలు ఏకగ్రీవం

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలో 11 సాగునీటి సంఘాలు సంబంధించి ఎన్నిక శనివారం అన్ని ఏకగ్రీవంగా నిర్వహించారు. ఎన్నికల్లో అధ్యక్షులు గంగమాంబాపురం చెరువు అధ్యక్షులు అప్పలరాజు, ఉపాధ్యక్షులు తిరుమలయ్య, సురేంద్రనగర్ చెరువు అధ్యక్షులుగా గోవర్ధన్ నాయుడు, ఉపాధ్యక్షులుగా పెరియా స్వామి రెడ్డి, ఎల్ ఆర్ పేట చెరువు అధ్యక్షులుగా పట్టాభి రెడ్డి ఉపాధ్యక్షులుగా గంగయ్య, టీ కే ఎం పేట చెరువు అధ్యక్షులుగా వల్లెమ్మ, ఉపాధ్యక్షులు గోవిం స్వామి కే ఎం పురం చెరువు అధ్యక్షులు విజయకుమార్, ఉపాధ్యక్షులుగా గీత, మిగిలిన చెరువులు సంబంధించి వివరాలు తెలియవలసింది. ఎన్నిక గట్టి బందోబస్తు నిర్వహించారు.

## పముఖ జ్యోతిష్యులు డాక్టర్ చక్రధర్ సిద్ధాంతికి సన్మానం




**తిరుపతి రూరల్, మేజర్ న్యూస్:** నంది అవార్డు గ్రహీత, దైవజ్ఞ రత్న, ప్రముఖ జ్యోతిష్యులు డాక్టర్ చక్రధర్ సిద్ధాంతికి శనివారం తిరుపతి వాసి అయిన గణేష్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ ఆధ్యాత్మికవేత్త డాక్టర్ చక్రధర్ సిద్ధాంతి ప్రముఖులకు ఆశీర్వచనం చేశారని, అదేవిధంగా మార్గశిర మాసం పౌర్ణమి సందర్భంగా తనకు ఆశీర్వాదం అందించారని తెలిపారు.

# రైతును రాజు చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## - ఎమ్మెల్యే డాక్టర్ నెలవలవిజయశ్రీ



**నాయుడుపేట టౌన్, మేజర్ న్యూస్:** అన్నం పెట్టే రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ఆదేశాల మేరకు సాగునీటి సంఘ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించడం జరిగిందని ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ అన్నారు. శనివారం ఉమ్మడి నెల్లూరు జిల్లా నాయుడుపేటలోని టీడీపీ కార్యాలయం వద్ద టీడీపీ ఇన్‌చార్జ్ నెలవల సుబ్రమణ్యం, పార్టీ నాయకులతో కలిసి నూతనంగా ఎన్నికైన సాగునీటి సంఘాల అధ్యక్షులు, డైరెక్టర్‌లకు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సూళ్లూరుపేట నియోజకవర్గంలో ఉన్న 144 చెరువులకు సంబంధించి నిర్వహించిన సాగునీటి సంఘ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ ఎన్నికల నిర్వహణకు కృషిచేసిన అధికారులకు, నాయకులకు అభినందనలు తెలియజేశారు. వర్షాలకు నష్టపోయిన రైతులకు ఆదుకునే విధంగా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. టీడీపీ ఇన్‌చార్జ్ నెలవల సుబ్రమణ్యం మాట్లాడుతూ టీడీపీకి ప్రజాభిమానం ఉందని మెండైనా కార్యకర్తలు, బలమైన నాయకత్వం ఉన్న కారణంగానే అన్ని ఎన్నికల్లో విజయం సాధ్యమవుతుందన్నారు. గ్రామాల్లో రైతులు సాగునీటికి ఇబ్బందులు పడకుండా సాగునీటి సంఘ అధ్యక్షులు షేక్‌ఆ.యేషా పనిచేయాలన్నారు. రైతులను సమన్వయం చేసుకుని ఎక్కడా ఒక్క సెంటు భూమి కూడా ఎండకుండా రైతులకు సహరించాలన్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా సాగునీటి సంఘ ఎన్నకలను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గుజ్జులపూడి విజయ్ కుమార్ నాయుడు, ఓజిలి సాగునీటి సంఘం అధ్యక్షురాలు షేక్తె.లుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్, కంకణాల సత్య వరప్రసాద్ నాయుడు, వల్లూరు మురళీధర్ రావు, సురేష్ రెడ్డి ,రఫీ, కోటేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చిత్తూరు జిల్లా వైసిపి ఉపాధ్యక్షుడిగా కె కోదండరెడ్డి



**శాంతిపురం మేజర్ న్యూస్:** వై యస్ ఆర్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు వై యస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలతో, పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి, చిత్తూరు జిల్లా అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి సలహా మేరకు కుప్పం నియోజకవర్గ సమన్వయ కర్త ఎమ్మెల్సీ కె ఆర్ జె భరత్ అనుమతితో చిత్తూరు జిల్లా వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గా శాంతిపురం మండల దండికుప్పం పంచాయతీ చౌడంపల్లికి చెందిన కె. కోదండ రెడ్డి నియమించడం జరిగినది. కే కోదండ రెడ్డి ఇంతకు మునుపు శాంతిపురం మండల వైసిపి సమన్వయకర్తగా పార్టీ బలోపేతానికి అన్ని విధాలుగా కృషి చేశారు అని ఎమ్మెల్సీ భరత్ అన్నారు. ఈ సందర్భంగా నూతన వైసిపి చిత్తూరు జిల్లా ఉపాధ్యక్షుడు కే కోదండ రెడ్డి మాట్లాడుతూ ఈ అవకాశాన్ని నాకు ఇవ్వడం చాలా ఆనందంగా ఉందని పార్టీ బలోపేతానికి అన్ని విధాల కష్టపడి పని చేసి రానున్న రోజుల్లో వైసిపి పార్టీ ను గెలిపించుకునే విధంగా శక్తి వంచన లేకుండా పనిచేస్తానని అన్నారు.



## దళితుల అభ్యున్నతికి నాగయ్య ఎనలేని కృషి

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్ :** దళితుల అభ్యున్నతి కోసం కదిరి మంగళం నాగయ్య ఎనలేని కృషి చేశారని ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చెంగల్రాయులు తెలిపారు. ఈ మేరకు శనివారం స్థానిక అంబేద్కర్ భవన్‌లో ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు కే.నాగయ్య 10వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాగయ్య చిత్రపటానికి పూలమాల లేసి నివాళులు అర్పించారు.అనంతరం చెంగల్రాయులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో దళితుల అభివృద్ధి కోసం నాగయ్య అనేక పోరాటాలు చేశార న్నారు. ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘాన్ని స్థాపించి, పలు రంగాలలో దళిత ఉద్యోగులు ఎదుర్కొన్న సమస్యలపై అలుపె రగని పోరాటం చేశారని గుర్తు చేశారు.ఆయన సేవలను గుర్తించి ఎస్వీ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ అందజేసింది, ప్రభుత్వం ఎస్సీ కమిషన్ సభ్యులుగా నియమించిందని గుర్తు చేశారు.ఆయన పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు దళిత జాతి అభ్యున్నతి కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ ఆశయ సాధన కో సం పాటుపడాలన్నారు.ఈ కార్యక్రమంలో దళిత నాయకులు ఎం. నాగరాజు,గోవిందు, ఎం. ధనుంజయులు,పి.వెంకట ముని,రెడ్డప్ప, కురకాల్వ మురళి, కృష్ణయ్య,ఇంద్ర ముని తదితరులు పాల్గొన్నారు.

## నీటి సంఘం ఆయకట్టుదారుల ఎన్నికల్లో జనసేన అభ్యర్థి ఏకగ్రీవం

**పుంగనూరు, మేజర్ న్యూస్:** నీటి సంఘం ఆయక టుదారుల ఎన్నికల్లో చదల పంచాయతీ ఉమ్మడి కూటమి అభ్యర్థి ఆర్ చంద్రారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పుంగనూరు మండలం నీటి సంఘాల ఎన్నికలను పాలకులు ప్రతిష్టాత్మకంగా తీసుకొన్నారు. నియోజకవర్గంలో దాదాపు అన్ని పార్టీ లకు సంబందించిన అభ్యర్థులు కమిటీలో పోటి కి సిద్దమైన పుంగనూరు మండలం చదళ్ళ గ్రామంలో ఉమ్మడి కూటమి టిడిపి నాయకులు,జనసేన నాయకులు డా. వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆదేశాల తో నీటి సంఘం ఆయకట్టు కు సంబందించి నిర్వహిస్తున్న ఎన్నికల్లో ఏకగ్రీవం అయ్యేందుకు పంతాలు, పట్టింపులు ఉండకూడదని, ప్రభుత్వ పరంగా ప్రోత్సాహక బహుమతి కూడా ఉంటుందని గ్రామాల్లో రైతులకు తెలియజేసి చెరువు లు బాగుపడితే రైతన్న లకు ఉపయోగంను ఆయకట్టు దారులందరికి తెలియజేసి వారి అందరి నిర్ణయం మేర చదళ్ళ గ్రామం నీటి సంఘాల ఎన్నికల్లో జనసేన పార్టీ అభ్యర్థి ఆర్.చంద్రా రెడ్డి ని ప్రెసిడెంట్ గావైస్ ప్రసిడెంట్ జి. రాజారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్య క్రమంలో జనసేన నాయకులు శివ కుమార్ రెడ్డి,నరేంద్ర రెడ్డి, టీడీపీ నాయకులు వెంకట రెడ్డి, సుధాకర్ రెడ్డి జనసేనా కార్యకర్తలు జయపాల్ రెడ్డి, భాస్కర రెడ్డి, వెంకటరమణ, రెడ్డి శంకర్ రెడ్డి, చంద్ర మోహన్ రెడ్డి, నాగరాజ, వెంకట రెడ్డి, సలీం భాష, సద్దాం తదితరులు పాల్గొన్నారు.



## అన్ని సాగునీటి సంఘాలు ఏకగ్రీవం

**సూళ్లూరుపేట మేజర్‌న్యూస్:** మండలంలో సాగునీటి సంఘాల ఎన్నికలు ప్రశాం తంగా ముగిసాయి. సాగునీటి సంఘం ఎన్నికలు నిర్వహిం చారు. దామా నెల్లూరులో ఏకగ్రీవంగా అధ్యక్షులను ఉపాధ్యక్షులను ఎన్నుకోవడం జరిగింది ఎన్నిక కాబడిన అధ్యక్షులకు ఉపాధ్యక్షులకు డైరెక్టర్లకు ఇరిగేషన్ అధికారులచే సాగునీటి సంఘం ప్రతినిధులుగా సర్టిఫికెట్ అందజే శారు. సూళ్లూరుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, ఆశీస్సులతో దామా నెల్లూరులో పుట్టు విజయకుమార్ ఆధ్వ ర్యంలో ఏకగ్రీవాల పర్వం కొనసాగింది, దామా నెల్లూరు సాగునీటి సంఘం అధ్యక్షులుగా చిల్లకూరు సాయిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. ఉపాధ్యక్షులుగా ఎస్.కె ఫాతిమా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు సాగునీటి సంఘం ఎన్నికలకు ఇరిగేషన్ ఏఈ ఉచ్చూరు రమేష్ మండల పరిధిలోని అన్నీ సాగునీటి సంఘాల ఎన్నికలకు ఏర్పాట్లు చేశారు ఎన్నికల అధికారి పర్యవేక్షణలో ఎన్నికలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో పోలూరు గురవయ్య హేమభూషన్, బాబు, సుబ్రహ్మణ్యం, చింతల మాధవ్ సాగునీటి సంఘం డైరెక్టర్లు అధికారు లు పాల్గొన్నారు.

